


# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025





మంగళవారం 24-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 280 రూ॥ 6.00










చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# రెండు రాజ్యసభ స్థానాలు కాంగ్రెస్‌కు సాధ్యమా?

## ఊసరవెల్లి రాజకీయాలకు తెరపడనుందా?

## ఉత్కంఠగా మారిన రాజ్యసభ ఎన్నికలు?

- రాజ్యసభ ఎన్నికల్లో ట్విస్ట్ లే ట్విస్టులు!
- రాజకీయ రంగులు తేలిపోనున్నాయా?
- ఏ పార్టీ పొత్తు ఎవరితో తేలనుందా?
- పది మంది ఎమ్మెల్యేల పదవులు పోయే సమయం ఆసన్నమైందా?
- కేసీఆర్ విప్ జారీ చేస్తారా! రాజకీయ వ్యూహం రచిస్తారా?
- కేసీఆర్ విప్ జారీ చేస్తే పరిస్థితి ఏమిటి?
- పార్టీ మారిన ఎమ్మెల్యే లు పదవులు కాపాడుకుంటారా?

- విప్ కు విరుద్ధంగా ఓటేసి సభ్యత్వాలు కోల్పోతారా?
- ఇప్పుడున్న ఎమ్మెల్యే ల సంఖ్యా బలం కాంగ్రెస్ కు సరిపోదు.
- పార్టీ మారిన ఎమ్మెల్యే లు ఓట్లేసినా కాంగ్రెస్ రెండు సీట్లు గెలవలేదు.
- కేసీఆర్ ధైర్యం చేసి ఒక సీటుకు పోటీ పెడతారా?
- పార్టీ మారిన పది మంది కాంగ్రెస్ కు చేయిచ్చి బీఆర్ఎస్ కు ఓటేస్తారా?
- వాళ్ళు కూడా గైర్హాజరుతారా?

- ఆలా చేసినా విప్ దిక్కారమే అవుతుంది?
- పది మంది ఎమ్మెల్యే లకు ముందు నుయ్యి వెనుక గొయ్యి కానుందా?
- అనారోగ్య కారణాలు చెప్పి తప్పించుకుంటారా?
- ఏక కాలంలో పది మంది కి అనారోగ్యం సాధ్యమౌతుందా?
- అనేక చిక్కు ముడులలో రాజ్యసభ ఎన్నిక ప్రక్రియ?
- గొప్యతకు తావులేదు... తప్పించుకునే ఛాన్స్ లేదు!
- కాంగ్రెస్ బలం 66 -సిపిఐ పార్టీకి ఒక్క సీటు వుంది.
- ఒక్క రాజ్య సభ గెలుపుకు 41 మంది ఎమ్మెల్యే లు అవసరం!

- 10 మంది పార్టీ మారిన ఎమ్మెల్యే లు కలిస్తే 77 అవుతుంది.
- రెండు సీట్లు గెలుచుకోవాలంటే 82 ఓట్లు కావాలి.
- కాంగ్రెస్ కు ఎంఐఎం మద్దతు ఇస్తే లెక్క సరిపోతుంది?
- పార్టీ మారిన ఎమ్మెల్యే లు ఓట్లేస్తేనే సాధ్యమౌతుంది?
- పది మంది జారుకుంటే మొదటికే మోసం వస్తుంది?
- సీఎం రేవంత్ రెడ్డి ని నమ్ముకొని ఓటేస్తారా?
- పదవులు పోయినా సరే అని విప్ దిక్కరిస్తారా?
- పదవులు కాపాడుకోవడమే మేలనుకుంటారా?

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణలో ఖాళీ అయిన రెండు రాజ్యసభ సీట్లు కాంగ్రెస్ సొంతం కానున్నాయా? ఈ రెండు సీట్లు సాధించుకోవడం సాధ్యమా? కాంగ్రెస్‌కు సంఖ్యా బలం సరిపోతుందా? మిత్రులు కలిసి వచ్చినా రెండు రాజ్యసభ గెల్చుకునే అవకాశం వుందా? అంటే స్పష్టమైన సమాదానం ఎవరూ చెప్పలేరు. ఆఖరు నిమిషం వరకు చెప్పడానికి అవకాశమే లేదు. రెండు రాజ్యసభ సీట్లు ఏకగ్రీవంగా సాధించుకునే ఎమ్మెల్యేల కాంగ్రెస్‌కు లేదు. అలాగని కనీసం ఒక్క సీటు పొందేందుకు కూడా బిఆర్ఎస్ బలం సరిపోదు. మరి ఎలా? అనే ప్రశ్నలు అనేకం ఉత్పన్నమౌతున్నాయి. ఇప్పుడే రాజకీయాల అసలు రంగు బైటపడే అవకాశం కనిపిస్తోంది. కాంగ్రెస్‌కు బిఆర్ఎస్ అవకాశం కల్పించినా బిజేపి చేసే ఆరోపణలకు బలం చేకూరుతుంది. బిఆర్ఎస్‌కు బిజేపి సహకరించినా కాంగ్రెస్ విమర్శలు నిజమని ఒప్పుకున్నట్లౌవుంది. ఒక వేళ కాంగ్రెస్, బిజేపిలు లోపాయి కారి ఒప్పందాలు జరుపుకునే అవకాశం కనిపించలేదు. ఎందుకంటే రాజ్యసభ ఎన్నికల్లో సాధ్యమే కాదు. ఏ రకంగా చూసిన పాలకపక్షం కాంగ్రెస్ రెండు సీట్లు కైవసం చేసుకోలేదు. ప్రతిపక్ష బిఆర్ఎస్‌కు ఒక్క సీటు దక్కేందుకు ఆస్కారం లేదు. కాని పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు, బిజేపి కలిస్తే బిఆర్ఎస్ ఒక్క సీటు సాధ్యమే? కాని ఇది కూడా సాధ్యమయ్యే పని అసలే కాదు. మరి కాంగ్రెస్ ఎలా రెండు సీట్లు సాదిస్తుంది. ఒక వేళ బిజేపి పోలింగ్‌కు గౌర్హాజరైనా సరే కాంగ్రెస్‌కు రెండు సీట్లు దక్కేలా కనిపించడం లేదు. కాని పది మంది పార్టీ మారిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మాత్రం కచ్చితంగా రెండు సీట్లు దక్కడానికి ఇబ్బందేమీ లేదు. అయినా అది కూడా సాధ్యమేనా? అనే ప్రశ్న కూడా వుంది. బిఆర్ఎస్ వేసే అడుగులతో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా మారిపోయే అవకాశాలైతే కనిపిస్తున్నాయి. ఇక్కడ ఇరుక్కుపోయేది మాత్రం కేవలం పది మంది పార్టీ మారిన ఎమ్మెల్యేలే కీలకం. కాకపోతే మరో ఉపద్రవం ముందు రానున్నది. రాజ్యసభ ఎన్నికల పోలింగ్ మార్చి 16. ఇంకా చాలా సమయం వుంది. కాని ఈ లోపు సుప్రింకోర్టులో పిరాయింపు ఎమ్మెల్యేల తీర్పు ఎలా వచ్చినా వారికి రాజ్యసభ ఎన్నికల రూపంలో ముప్పు కనిపిస్తూనే వుంది. ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమిటంటే పిరాయింపు ఎమ్మెల్యేల మీద అనర్హత వేటు పడితేనే కాంగ్రెస్‌కు లాభం. ఏ బుజ్జగింపులతో పని వుండదు. సుప్రింకోర్టు అనర్హత వేటు వేయకుండా మరో వాయిదా ఇచ్చినా కాంగ్రెస్‌కు లాభమే? కాని ఎటు చూసినా పిరాయింపు ఎమ్మెల్యేలకు ముందు నుయ్యి వెనుక గొయ్యి కావడం మాత్రం ఖాయం. ఇప్పుడు అసలైన రాజకీయం మొందలౌతుంది. రాజ్యసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలవకపోయినా ఒక అభ్యర్ధిని నిలబెడితే మాత్రం పది మంది పార్టీ మారిన ఎమ్మెల్యేల పరిస్దితి ఆగమ్య గోచరమే? ఎన్నికలకు దూరంగా వుండేందుకు బిఆర్ఎస్ నిర్ణయం తీసుకుంటే అది పరోక్షంగా కాంగ్రెస్‌కు మేలు జరుగుతుంది. అప్పుడు కాంగ్రెస్, బిఆర్ఎస్ చేస్తున్న రాజకీయాలపై బిజేపికి అస్త్రం దొరుకుతుంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఆడుతున్న నాటకాల మూలంగానే రాజకీయ లలాటం జరగుతుందని తేలిపోతుంది. ఏ రకంగా చూసుకున్నా, అన్ని పార్టీలకు పితలాటకమే. ఇలాంటి సందిర్ఘ పరిస్ధితి గతంలో ఎప్పుడూ లేదు. ఇక్కడ కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు ఏ నిర్ణయం తీసుకున్నా ఇబ్బందే...ఏ నిర్ణయం తీసుకోకపోయినా ఇబ్బందే? ఇది విచిత్రమైన రాజకీయ వాతావరణాన్ని తెచ్చిపెడుతుంది. రాష్ట్ర రాజకీయాలను ఒక్కసారిగా మార్చే అవకాశం వుంది. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పోటీ చేయనప్పుడు, బిజేపికి సపోర్టు చేస్తున్నారన్న విమర్శలు ఎదుర్కొన్నది. దేవనపల్లి కవిత చెబుతున్న మాట నిజమౌతుంది. కాంగ్రెస్‌కు సపోర్టు చేసేలా ఎన్నికల బరి నుంచి తప్పుకుంటే కాంగ్రెస్ గెలుపుకు రాజ్యసభలో బిఆర్ఎస్ సహకరిస్తున్నట్లౌవుతుంది. ఏ రకంగా చూసినా ఇక్కడ బిఆర్ఎస్ కూడా ఇబ్బందికరమే అవుతుంది. ఇప్పుడు కేసిఆర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తిగా మారింది. కాంగ్రెస్ ఎలాంటి వ్యూహాలు రచించాల్సిన అసవరం లేదు. ఒకటి మాత్రం పక్కా గెల్చుకుంటుంది. పది మంది పార్టీ మారిన ఎమ్మెల్యేలు సహకరిస్తే రెండో సీటు కూడా కైవసం చేసుకుంటుంది. ఇప్పుడు కేసిఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తిగా మారింది. కాకపోతే పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేలు పదవీ త్యాగానికి సిద్దపడాలి. ఏ రకంగా చూసిన వారికి ముందు ముప్పు వున్నట్లే లెక్క. పదవి పోవడం ఖాయంగానే పక్కా!! ఏది జరిగితే అది జరుగుతుందని ఆ పది మంది ఓటు వేస్తారా? అనర్హత వేటు పడినా సరే అని ధైర్యం చేస్తారా? సిఎం. రేవంత్‌రెడ్డిని నమ్ముతారా? ఈ విషయంలో సిఎం. రేవంత్‌రెడ్డే కాదు, బ్రహ్మదేవుడు కూడా పిరాయింపు ఎమ్మెల్యేలను ఎవరూ కాపాడలేరు. బిఆర్ఎస్ పార్టీ విప్ దిక్కరిస్తే పది మంది పదవులు పోవడం అనేది ఖాయం. అప్పుడు మళ్లీ ఉప ఎన్నికలకు వెళ్లే ధైర్యం చేస్తారా? పదవులు పోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ మళ్లీ టికెట్ ఇస్తుందన్న నమ్మకం లేదు. అలాగని అందులోనూ కొంత మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌కు ఓటేస్తారన్న నమ్మకం కూడా లేదు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఎట్టిపరిస్దితుల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే అవకాశం లేదు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్ధులను గెలిపించారు. ఆయన విప్‌ను అనుసరిస్తే ఆయన పదవి పోదు. కాకపోతే ఇప్పట్లో బిఆర్ఎస్ చేరదీయదు. కాని ఎమ్మెల్యే పదవి మాత్రం కాపాడుకున్నట్లౌవుంది. అలా పార్టీన వారిలో ఓ నలుగురు విప్‌కు అనుగుణంగా వెళ్లినా కాంగ్రెస్ రెండు సీట్లు గెలిచే అవకాశం మళ్లీ మొదటికి వస్తుంది. అంతెందుకు ఎమ్మెల్యే పదవులు కాపాడుకోవాలంటే విప్‌ను అనుసరించాలి. కాంగ్రెస్‌కు ఓటు వేయకుండా వుండాలి. అప్పుడు ఎమ్మెల్యే పదవులు పోవు. కాని కాంగ్రెస్‌కు దూరమౌతారు. అటు, ఇటు ఎటు కాకుండా పోతారు. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయకుండా బిఆర్ఎస్ విప్‌ను అనుసరిస్తే మరు నాటి నుంచే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వారిని దూరం పెడతారు. పార్టీ కార్యక్రమాలను హాజరు కానివ్వరు. ఒక రకంగా చెప్పాలంటే పార్టీ నాయకులే ఆ ఎమ్మెల్యేలను తరిమి కొడతారు. ఇప్పటికే జగిత్యాల, పటాన్ చెరువు నియోజకవర్గాలలో చూస్తూనే వున్నాయి. అది పది మందిఎమ్మెల్యేలు ఎదుర్కొవాల్సి వుంటుంది. సహజంగా అదికార పార్టీకి సంఖ్యాబలం పూర్తిగా వుంటేనే ఏకగ్రీవం అవుతారు. లేకుంటే ఎన్నికలు జరుగుతాయి. ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి రెండు రాజ్యసభ సీట్లకు అవసరమైన సంఖ్యా బలం లేదు. సిఎం. రేవంత్ రెడ్డి రెండు సీట్లకు అభ్యర్ధులను నిలబెడతామంటున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికయ్యే సీటుకు కాంగ్రెస్ అదిష్టానం సూచించిన అభిషేక్ సింగ్వీ పేరు ఖరారైనట్లు వార్తలు వస్తున్నాయి. రెండో దానికి కాంగ్రెస్ పార్టీ తరుపున ఉప రాష్ట్ర పదవికి పోటీ చేసిన జస్టిస్. సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేస్తారని అంటున్నారు. గతంలో ఉప రాష్ట్రపతిగా పోటీ చేసినప్పుడే సంఖ్యాబలం లేకున్నా నిలుచున్నారు. ఇప్పుడు కూడా అదే పరిస్ధితి వుంది. అయినా ఆయన ధైర్యం చేస్తారా? అన్నది కూడా ముఖ్యమైపోయింది. అనవసరంగా ప్రతిష్టకు కాంగ్రెస్ పోతుందా? అనే చర్చ కూడా పార్టీలో జరుగుతోంది. ఒక్క రాజ్యసభ సీటు కోసం పది మంది ఎమ్మెల్యేల పదవిని బలి చేస్తారా? అని కూడా అనుకుంటున్నారు. ఎలాగూ సుప్రింకోర్టు వేటు వేసే అవకాశాలు కనిపిస్తున్నప్పుడు విప్ దిక్కరించి ఓటు వేయడం మేలనుకుంటున్నారా? అది కాంగ్రెస్ నిర్ణయమా? లేక పార్టీ మారిన పది మంది ఒప్పుకుంటారా? ఇలా రకరకాల చిక్కు ముడులు వున్నాయి. ఇప్పుడు బిఆర్ఎస్ విప్‌ను అసుసరించినా మళ్లీ బిఆర్ఎస్ తీసుకునే అవకాశం లేదు. అందులోకి వెళ్లేందుకు దారి లేదు. కేసిఆర్ క్షమిస్తారన్న నమ్మకం లేదు. ఎటు చూసినా గందరగోళమే కనిపిస్తోంది. ఒక వేళ బిజేపి విప్ జారీ చేయకపోతే పరిస్దితి ఎలా వుంటుందో అనే చర్చ కూడా సాగుతోంది. కేంద్రంలో అదికారంలో వున్న బిజేపి విప్ జారీ చేయకపోయినా, గౌర్హాజరైనా సరే ఎంతో కొంత కాంగ్రెస్‌కు మేలు చేసినట్లే...అవుతుంది. ఇలాంటి చిత్రమైన రాజకీయం ఎప్పుడూ రాలేదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



మంగళవారం 24-02-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 280 రూ॥ 6.00




## తెలంగాణ క్యాబినెట్ భేటీ
### జనగణనపై కీలక చర్చ

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఇవాళ(సోమవారం) క్యాబినెట్ సమావేశం అయింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చిస్తున్నారు. అయితే, స్వల్ప అనారోగ్యం కారణంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశానికి హాజరు కాలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జనగణనపై మంత్రిమండలి భేటీలో కీలక చర్చ జరిగింది. ఈ చర్చలో జనగణన వివరాలను తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. రెండు దశల్లో జనగణన ప్రక్రియ 2027 ఫిబ్రవరిలో రెండో దశ ప్రారంభం కానుంది. జనగణన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గంలో చర్చించారు. జనగణన-2027 కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. మే 11వ తేదీ నుంచి హౌస్ లిస్టింగ్ ప్రారంభం కానుంది. రాష్ట్రంలో జనగణన ప్రక్రియకు 89 వేల మంది సిబ్బందిని నియమించింది. మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. జనగణన 2027పై కేబినెట్ నిర్ణయాలని సీఎస్ రామకృష్ణారావు వెల్లడించారు. కేంద్రం నిర్దేశించిన 34 ప్రశ్నలతో జనగణన హౌస్ లిస్టింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది. హౌస్ లిస్టింగ్‌కు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 34 ప్రశ్నల నమూనాను సీఎస్ వివరించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జనగణన ప్రక్రియలో పాలుపంచుకుంటారని తెలిపారు.



## చల్లబడ్డ వాతావరణం
### హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షం

హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడ్డాయి. హైదరాబాద్ లోని ఎల్బీ నగర్, వనస్థలిపురం, మీర్ పేటలో వర్షం కురిసింది.
ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, మాదాపూర్, కొండాపూర్, ఎల్బీనగర్, కూకట్‌పల్లి, ఉప్పల్, మాసబ్‌ట్యాంక్, అమీర్‌పేట తదితర ప్రాంతాల్లో వర్షం కురుస్తుండటంతో రోడ్లు జలమయం అయ్యాయి. ఆయా మార్గాల్లో వెళ్లే వాహనదారులు ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బంది పడుతున్నారు.
వికారాబాద్ జిల్లా తాండూరులో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. మరోవైపు సిద్దిపేట జిల్లాలోని దుబ్బాకలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలు ప్రాంతాలు జలమయ్యాయి. రాబోయే మూడు రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశముందని.. దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి మరత్వాడా వరకు సగటున సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించిన కారణంగా తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది.



# ప్రభుత్వానికి కవిత సవాల్





## నడిగడ్డ ప్రజలకు మోసం చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్



- కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షల మంది రైతులకు రుణమాఫీ ఎగ్గొట్టింది. వెంటనే వారికి రుణమాఫీ చేయాలి.
- ప్రజల కోసం కొత్త ఆయుధాన్ని సిద్ధం చేస్తున్న... ఆ ఆయుధం మీ చేతిలో రాజకీయ అస్త్రమవుతది.
- నడిగడ్డ సీడ్ పత్తి రైతులకు వారంలోగా బకాయిలు చెల్లించాలి.
- లేదంటే రైతులందరితో కలిసి గద్వాల్ లో పెద్ద ఎత్తున దీక్ష చేపడతాం.
- తుమ్మిళ్ల, నెట్టింపాడు పనులు చూసి నత్తలు కూడా సిగ్గుపడుతున్నాయి.
- రైతు సంఘర్షణ సభ లో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.
- కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చేందుకు వందలాది మంది రైతులతో కలిసి వెళ్లిన కవిత .
- కలెక్టరేట్ లోకి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు.
- అక్కడే బైఠాయించి ఆందోళనకు దిగిన కవిత , రైతులు.

హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన అన్ని హామీలను తుంగలో తొక్కి వారిని మోసం చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. అధికారంలోకి రాగానే 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికి 15 లక్షల మంది రైతులకు రుణమాఫీ ఎగ్గొట్టిందన్నారు. రైతు రుణమాఫీ కి సంబంధించిన లెక్కలపై చర్చకు రావాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లాలోని గద్వాల్ పట్టణంలో జరిగిన రైతు సంఘర్షణ సభలో పాల్గొని ఆమె మాట్లాడారు. నడిగడ్డ సీడ్ పత్తి రైతులకు జరుగుతున్న అన్యాయం పై ఆవేదన వ్యక్తం చేశారు. వారికి రావాల్సిన బకాయిలను ఇవ్వకుండా రైతులను వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా రైతులకు ఇవ్వాల్సిన బకాయిలన్నీ ఇవ్వకపోతే గద్వాల్ లో పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని హెచ్చరించారు. రైతులతో కలిసి దీక్ష చేపడతామన్నారు. రైతులకు కరెంట్, యూరియా సప్లయ్ చేయటం కూడా ప్రభుత్వానికి చేతకావటం లేదని ఎద్దేవా చేశారు. యూరియా కోసం యాప్ లో బుక్ చేసుకోవాలని ప్రభుత్వం రూల్ పెట్టటాన్ని ఆక్షేపించారు. ముందు రైతులకు స్మార్ట్ ఫోన్లు ఇచ్చి ఆ తర్వాత యాప్ లో బుక్ చేసుకునే విధానం తేవాల న్నారు. రైతు భరోసాను ఈ ముఖ్యమంత్రి ఎన్నికల కోసం ఇచ్చే గిఫ్ట్ చేసేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ముందు రైతు భరోసా వేస్తామంటూ నిసిగ్గుగా చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలప్పుడు మాత్రమే ప్రభుత్వానికి రైతులు గుర్తు వస్తున్నారన్నారు. అటు అడవిలో అన్నలకు, ఇటు రైతన్నలకు మాత్రమే అందరూ భయపడతారని గుర్తు చేశారు. ఐతే అన్నలను కేంద్రం అమానవీయంగా చంపుతుంటే...రైతన్నలను రాష్ట్ర ప్రభుత్వం దారుణంగా ఇబ్బంది పెడుతోందని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని...రైతన్నలను తిప్పలు పెడుతున్న కాంగ్రెస్ కు ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారని అన్నారు. రైతన్నలకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**నడిగడ్డ ప్రజలకు మోసం చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్.**

గద్వాల్ ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో కూడా చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నారని కవిత అన్నారు. బీఆర్ఎస్ తనను సస్పెండ్ చేస్తే వెంటనే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని ఆమె చెప్పుకొచ్చారు. రాజకీయాలు చేయాలంటే నిజాయితీ, ధైర్యం ఉండాలన్నారు. దమ్ముంటే గద్వాల్ ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నాడో ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని వ్యక్తి ప్రజలకు ఏమీ మంచి చేస్తారో ఆలోచించాలని అన్నారు. ఇక నడిగడ్డకు బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుమ్మిళ్ల, నెట్టంపాడు పనులను చూస్తుంటే నత్తలు కూడా సిగ్గుపడుతాయని విమర్శించారు. కృష్ణ, తుంగభద్ర నదులు మనల్ని దాటుకొని వెళ్తున్న సరే ఇక్కడి ప్రజలకు నీళ్లు రావటం లేదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ కూడా ఇక్కడి ప్రజలను మోసం చేస్తోందన్నారు. ఇలా అయితే నడిగడ్డ రైతు ఎప్పుడు బాగుపడేదని ప్రశ్నించారు.

**ప్రభుత్వాన్ని నిలదీసే వజ్రాయుధమవుతాం.**

బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని నిలదీసి ప్రశ్నించేందుకు త్వరలోనే పార్టీతో మీ ముందుకు వస్తున్నానని మీ ఆశీర్వాదం కావాలంటూ ప్రజలను కోరారు. ప్రభుత్వాన్ని నిలదీసేందుకు కొత్త ఆయుధాన్ని సిద్ధం చేస్తున్నానని అది ప్రజలకు వజ్రాయుధం అవుతుందని కవిత అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో మా తమ్ముడు గవినోళ్ల శ్రీనివాస్ ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. అదే విధంగా మున్సిపల్ ఎన్నికల్లో వడ్డేపల్లి మున్సిపాలిటీని గెలుచుకున్నామని...గద్వాల్ నుంచే జాగృతి జాగృతి జైత్రయాత్ర మొదలైందని చెప్పారు. ఎవరు గెలిచినా సరే వారిని కాంగ్రెస్ పార్టీలోకి తీసుకెళ్లే పిచ్చి రాజకీయాలు జిల్లాలో నడుస్తున్నాయని విమర్శించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మూటలతో వస్తారని...వాళ్లు ఇచ్చింది తీసుకోని మీ కోసం పనిచేసే వాళ్లకే ఓటు వేయాలని కవిత పిలుపునిచ్చారు. మీ నెత్తి కొట్టి సంపాదించిన సొమ్మును కచ్చితంగా తీసుకోండని ప్రజలకు సూచించారు. గద్వాల్ లో అత్త, అల్లుడే కాకుండా కొత్త నాయకత్వం రాబోతుందని అన్నారు. నడిగడ్డ ప్రజల కోసం పోరాడుతున్న నడిగడ్డ పోరాట హక్కుల సమితి ఛైర్మన్ గొంగళ్ల రంజిత్ ను ఆశీర్వదించాలని కోరారు.







**కలెక్టరేట్ వద్ద ఉద్రిక్తత.**

సభ అనంతరం రైతుల సమస్యలపై వినతి పత్రం ఇచ్చేందుకు పెద్ద ఎత్తున రైతులు వెంట రాగ కవిత కలెక్టరేట్ కు బయలు దేరారు. అయితే కలెక్టరేట్ లోపలకి వెళ్లేందుకు అనుమతి లేదంటూ పోలీసులు కలెక్టరేట్ గేట్ కు తాళం వేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసుల తీరుకు వ్యతిరేకంగా కవిత సహా రైతులు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం రైతులతో కలిసి కలెక్టరేట్ లోకి వెళ్లి కలెక్టర్ సంతోష్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.

# రాహుల్ గాంధీని ప్రధాని చేసేందుకు సిద్ధం కండి

- రానున్న ఎన్నికల్లో అత్యధిక ఎంపి స్థానాలు దక్కేలా కృషి
- దేశ సమస్యలకు అదొక్కటే పరిష్కారం
- డిసిసి అధ్యక్షుల శిక్షణాశిబిరంలో డిప్యూటి సీఎం భట్టి



వికారాబాద్, నేటిధాత్రి:
రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఈ దేశంలోనే రుగ్మతలకు పరిష్కారం లభిస్తుందని, ఆయనను ప్రధాన మంత్రిగా చేసే వరకు రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నిరంతరం పనిచేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రెండు రాష్ట్రాల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని డిప్యూటీ సీఎంఅన్నారు. వికారాబాద్ లో నిర్వహిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో సోమవారం ఆయన మాట్లాడారు. కుల సమస్యలు, రిజర్వేషన్లు, కాంగ్రెస్ వాదిగా కుల వివక్ష నిర్మూలనకు ఎలా పోరాటం చేయాలన్న అంశంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రసంగించారు. దేశంలో అంటరానితనం, వివక్ష సమస్య ఎక్కడ ఎదురైనా రాహుల్ గాంధీ అక్కడ ప్రత్యక్షం అవుతారని తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రోహిత్ వేముల కుల వివక్షను భరించలేక బలవన్మరణానికి పాల్పడితే రాహుల్ గాంధీ నేరుగా యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో చర్చించి పోరాట విధానాన్ని ఖరారు చేశారని తెలిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలను ఎవరిని కూడా యూనివర్సిటీలోకి రానివ్వలేదు అంటరానితనం సమస్యను సమస్యగా చూడాలి తప్ప రాజకీయ జోక్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచన అని వివరించారు. ఆయన ఆలోచన మేరకు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో రోహిత్ వేముల చట్టం తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు. ఈ రాష్ట్రంలో అధికారంలోకి వస్తాం రాగానే వనరులు సంపద సమానంగా పంచుతామని ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ప్రకటించారు ఆయన ప్రకటించినట్టుగా అధికారంలోకి రాగానే ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. దేశ స్వాతంత్రం అనంతరం ఎక్కడా జరగని కుల గణనను ప్రజా ప్రభుత్వం 50 రోజుల్లో పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందాలని వివరించారు.దేశానికి స్వాతంత్రం సాధించడంతోపాటు ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు అనేక విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని తెలిపారు. స్వాతంత్రం ముందు నుంచి దేశంలోని రుగ్మతల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న కాంగ్రెస్ పార్టీని దేశంలో లేకుండా చేసేందుకు బీజేపీ కాంగ్రెస్ ముక్తభారత్ చేస్తాం, రాజ్యాంగాన్ని మారుస్తాం అంటుంది అన్నారు. ఈ సమాజం సామాజికంగా, ఆర్థికంగా విభజన జరిగి ఇలాగే ఉండాలని కొన్ని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయని తెలిపారు. కులం అనేది భారతదేశంలో ఒక వాస్తవం, తాను కుల వివక్షణ ఎదుర్కొన్నానని వివరించారు. ఈ సమాజంలో కుల వివక్ష ఉంటుంది అన్న వాస్తవాన్ని మదిలో పెట్టుకుని బలమైన సంకల్పంతో అనుకున్న లక్ష్య సాధనకు ముందుకు పోతున్న క్రమం లో వివక్ష ఎదురైన అది మన లక్ష్యాలను దెబ్బతీయలేదని వివరించారు. అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఒక రాజకీయ పార్టీగా మాత్రమే కాదు దేశంలో అంటరానితనం, బాల్య వివాహం, వితంతు వివాహం వంటి అనేక రుగ్మతలపై దశాబ్దాలుగా ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. దేశ స్వాతంత్ర సంగ్రామం ఒక వైపు,సామాజిక అంశాలపై ఆందోళనలో మరోవైపు ఈ దేశంలో రెండు అంశాలను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమాంతరంగా ముందుకు తీసుకు వెళ్లిందని వివరించారు. కాకినాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సమావేశంలో అంట రానితనం పూర్తిగా నిర్మూలించాలని, దేవాలయాల్లో అందరికీ ప్రవేశం కల్పించాలని మాధవన్ తీర్మానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కేరళలో వైకాం సత్యాగ్రహ, మహారాష్ట్రలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో చౌదర్ సత్యాగ్రహం వంటి కార్యక్రమాలను అఖిలభారత కాంగ్రెస్ కమిటీ చేపట్టింది అన్నారు. గాంధీజీ ఆధ్వర్యంలో హరిజనోద్ధరణ పేరిట పెద్ద యాత్ర చేపట్టారని దళితుల దేవాలయల ప్రవేశం, దళిత వాడల్లో పారిశుద్ధ్యం వంటి కార్యక్రమాలు ఈ దేశంలో అంటరానితనాన్ని తొలగిస్తారని గాంధీ ఓ నమ్మకాన్ని ఏర్పరిచారని తెలిపారు. కరణ ద్వారా ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థిక స్వాతంత్రం లభించిందని తద్వారా సామాజిక వివక్ష ను ఎదుర్కొనేందుకు చేయూత లభించిందని డిప్యూటీ సీఎం వివరిం చారు. సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డాక్టర్ వంశీ చందర్ రెడ్డి, ఏ ఐ సి సి నాయకులు విశ్వనాథన్, సావంత్,సచిన్ రావు పాల్గొన్నారు.

## నా పేరుతో ఎలాంటి సంస్థలు లేవు.
### అలాంటి ప్రయత్నాలను ప్రోత్సహించం : కేటీఆర్



హైదరాబాద్, నేటిధాత్రి:
నేతన పేరుతో ఎలాంటి సంస్థలు లేవని, అలా సంస్థలు స్థాపించి కార్యకలాపాలు నిర్వహించేందుకు ఎలాంటి అనుమతులు లేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. కొంతమంది 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన' లాంటి పేర్లతో సంస్థలను ఏర్పాటు చేసి కార్యకలాపాలు చేపడుతున్నట్లు తెలిసిన నేపథ్యంలో ఆయన పైవిధంగా స్పందించారు. 'నా పేరుతో ఎలాంటి సంస్థలకఅనుమతి లేదు. అలాంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించబోం' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఎవరైనా సేవా దృక్పథంతో పనిచేయాలనుకుంటే కచ్చితంగా భారత రాష్ట్ర సమితి పరిధి లోనే పనిచేయాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.

### కలుషిత ఆహారం పెట్టారంటూ
## విద్యార్థుల ఆందోళన



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో ప్రభుత్వ గురుకుల, ఆశ్రమ పాఠశాలల పరిస్థితి తులు రోజురోజుకు దిగజారుతున్నాయి. నాణ్యత లేని, కలుషిత ఆహారం పెడుతున్నారని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తరచుగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలతో వందలాది మంది విద్యార్థినులు అస్వస్థతకు గురై దవాఖానల పాలవుతున్నారు. ఇటీవలే నాగర్‌కర్నూల్ సంఘటన మరవకముందే జనగామ జిల్లా పాలకుర్తి మండలం గూడురు గిరిజన బాలికల వసతి గృహంలో విద్యార్థినులు ఆందోళన బాట పట్టారు. కలుషిత ఆహారం పెడుతున్నారని ఆరోపిస్తూ తరగతులు బహిష్కరించి రోడ్డెక్కారు. మంచి ఆహారం పెట్టి, కనీస వసతులు కల్పించాలని, ప్రిన్సిపాల్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసనకు దిగారు.



21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



మంగళవారం 24-02-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 21 సంచిక : 280 రూ॥ 6.00



















చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

# పనితీరునే "సిద్ధాంతంగా" మార్చుకోకపోతే

# పార్టీల మనుగడ కష్టం

## ఓటర్ల ఆలోచనా తీరులో వస్తున్న పరిణితి

## ఏ స్థాయి ఎన్నికలకు ఆ స్థాయి సమస్యలకు ప్రాధాన్యత



- బోడిగుండుకు మోకాలుకు లంకెపెట్టడం కుదరదు
- లీగల్ కేసులు, ఈడీ దాడుల వల్ల పాలనపై దృష్టిపెట్టలేకపోతున్న ప్రభుత్వం
- "టీ4సి" అని ప్రభుత్వానికి బండి సంజయ్ పెట్టిన ముద్దుపేరు
- థర్మల్ టెండర్లలో అవినీతిపై హరీష్‌రావు ఆరోపణలు
- అవినీతిపై క్రూసేడర్లమంటూ రేవంత్ ప్రతిదాడి
- మున్సిపల్ ఎన్నికల్లో అవినీతిపై విపక్షాల ప్రచారం "పాక్షిక" సక్సెస్
- 2029 జమిలి ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్‌కు నష్టం
- అప్పుడు బీజేపీ, కాంగ్రెస్‌లకు పెరగనున్న ప్రాధాన్యం

**హైదరాబాద్, నేటిధాత్రి:**

గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నికల్లో ఓటింగ్ సరళిని పరిశీలిస్తే, స్థానిక, అసెంబ్లీ, లోక్‌సభ స్థాయిల్లో వోటర్ల ఆలోచనా పద్ధతి జరిగే ఎన్నికలను బట్టి మారుతోందన్నది స్పష్టమవుతోంది. నిజంగా ఇది ఓటర్లలో సానుకూల చైతన్యానికి చిహ్నం. "సైద్ధాంతికత" స్థానాన్ని "పనితీరు" ఆక్రమించిన నేపథ్యంలో ఇప్పుడు పార్టీలు తమ "పనితీరు"నే సిద్ధాంతంగా మార్చుకోవాల్సిన పరిస్థితి ఏ ర్పడింది. ఇందుకు బీజేపీకి పడిన ఓట్లే ఉ దాహరణ. గత లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి 35% ఓట్లుపోలవగా, ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో 15% మాత్రమే రావడం, ఈ పార్టీని జాతీయస్థాయి సమస్యలకు పరిష్కారంగా వోటర్లు పరిగణిస్తున్నారని అర్థమవుతోంది. ఈ కారణంగానే రాష్ట్రంలో అధికారంలో వున్న పార్టీకి స్థానిక ఎన్నికల్లో ఓటర్లు ప్రాధాన్యతనిస్తున్నారనుకోవాలి. ఇక బీఆర్ఎస్ విషయానికి వస్తే ఓట్ల కోసం ఇక ఎంతోకాలం తెలంగాణ సెంటిమెంట్‌ను ప్రయోగించడం వల్ల ఎటువంటి ప్రయోజనం వుండదని తేలిపోయింది. అధికారంలో వున్న పార్టీ మాత్రమే స్థానిక సమస్యలను సత్వరం పరిష్కరించగలుగుతుందన్న విశ్వాసం కూడా ఓటర్లు అధికార పార్టీ వైపునకు మళ్లడానికి మరో కారణం. గత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎన్నికల్లో అప్రతిహత విజయాన్ని నమోదు చేసిన బీఆర్ఎస్ ఈసారి ఓటమి పాలవడానికి ప్రధాన కారణమేంటంటే, అధి కారంలో ఉన్న కాంగ్రెస్ వల్లనే సమస్యలు తీరతాయన్న విశ్వాసం. ఇక్కడ వోటర్లలో వున్నది పార్టీ సెంటిమెంట్ కాదు, తమ సమస్యలకు సత్వర పరిష్కారం ఎట్లా లభిస్తుందన్న దానిపై ఏర్పడిన నమ్మకం! ఇవ్వాళ బీఆర్ఎస్ లేదా బీజేపీ అధికారంలో వున్నా తప్పకుండా ఆ పార్టీలకే ఓటర్లు పట్టం కట్టేవారన్నది తథ్యం. దీన్ని పార్టీలు గుర్తెరిగి, ఏ స్థాయి ఎన్నికలకు అనుగుణంగా తమ వ్యూహాలను, పనితీరు ప్రదర్శనను ప్రజలకు వివరించాలి. లేకపోతే అంతే సంగతులు! ఇదే సమ యంలో తెలంగాణ ఓటర్లలో మరో మార్పును కూడా గమనించాలి. కేవలం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లపైనే ఆధారపడకుండా మూడో పార్టీకి కూడా పోటీలో స్థానం కల్పించడం వీరి అద్భుత పరిణితికి నిదర్శనం. అదే బీజేపీ! ఇప్పటికి స్థానిక ఎన్నికల్లో పూర్తిస్థాయి బలాన్ని ప్రదర్శించలేకపోయినా, స్థిరమైన అభివృద్ధిని నమోదు చేయడం, వోటర్లు కాషాయపార్టీని కూడా పోటీలోకి దించుతున్నారనుకోవాలి. ఈ పరిణితి ఆంధ్ర ఓటర్లలో ఇంకా కనిపించడంలేదు! అందువల్ల వారి రాజకీయాలు కేవలం టీడీపీ, వైసీపీలకు మాత్రమే పరిమితమవుతోంది. ఈ ట్రెండ్‌నుంచి బయటపడితేఆంధ్రప్రజలు తమకు అవసరమైన రీతిలో పనిచేసేలా పార్టీలను శాసించగలుగుతారు.

ఫిబ్రవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ చాలా స్థానాల్లో తిరిగి బలం పుంజుకోవడం గమనార్హం. కాంగ్రెస్ ప్రధానంగా ఆరుగ్యారంటీల అమలుపై ఆధారపడి ఎన్నికల్లో పోటీపడగా, వీటి అమలు వైఫల్యాలను చూపుతూ బీఆర్ఎస్ కాంగ్రెస్‌ను ఎదుర్కొంది. ఫలితంగా పట్టణ ప్రాంత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 29% వరకు ఓట్లను పొందగలిగిందంటే కాంగ్రెస్ అమలు చే స్తున్న సంక్షేమ పథకాల పట్ల ఇంకా పూర్తి విశ్వాసం కలగడంలేదనే అర్థం. ఈ కారణంగానే చాలా మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. ఇదే సమయంలో ఇక్కడ మరో కీలక పరిణామాన్ని కూడా గమనించాలి. ఆశ్చర్యకరంగా ఇప్పటివరకు బీఆర్ఎస్‌కు పెట్టని కోట లుగా పరిగణించే కరీంనగర్, నిజామాబాద్‌ల్లో బీజేపీ ప్రవేశించడం! ఇదేమాదిరిగా ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను చాపకింద నీరులా బీజేపీ తన ఖాతాలో వేసుకుంటూ వెళితే అది బీఆర్ఎస్ ఆమేరకు క్రమంగా నష్టపోవడం ఖాయం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ముఖ్యమైన నా యకులు కాంగ్రెలో చేరిపోవడం బీఆర్ఎస్‌కు తీరని నష్టం కలిగించింది. ఇక పార్టీ నాయకుడు కేటీఆర్‌కు పట్టణ ప్రాంతాల్లో మంచి పలుకుబడి, అభిమానం వుంది. కాకపోతే గ్రామీణ ప్రాంతా ల ప్రజల్లో కేసీఆర్ పట్ల లోతైన భావోద్వేగపరమైన అనుసంధానత ఇప్పటికీ వుంది. అయితే కేటీఆర్ దీన్ని నిలుపుకోవడంలో ఇంకా ఎంతో కృషిచేయాలి. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం కొత్త సంక్షేమ పథకాలతో ప్రజలను ఆకట్టుకున్న కేసీఆర్ స్థానాన్ని, ఆరు గ్యా రంటీల వంటి ఇతర సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ ఆక్రమించడమే!

గ్రామీణ ప్రాంతాల్లో కేసీఆర్ సుస్థిరంగా నెలకొల్పిన భావోద్వేగపరమైన సంబంధాన్ని పార్టీ నిల బెట్టుకోలేకపోతే 2028 అసెంబ్లీ ఎన్నికల నాటికి పార్టీ పట్టణ ప్రాంతాలకే పరిమితమై కేవలం అర్బన్ పార్టీగానే మిగిలిపోయే అవకాశాలున్నాయి. సాధారణంగా అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు నాలుగేళ్ల తర్వాత ప్రభుత్వంలోని పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత మొదలవుతుంది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా అందుకు అతీతమేం కాదు. అందువల్ల 2027 వరకు కేటీఆర్, హరీష్‌రావులు రాష్ట్రంలో పార్టీ పలుకుబడి పడిపోకుండా కాపాడుకోగలగాలి. ఇందుకు ప్రజల్లో ప్రభుత్వం పట్ల పెరిగే వ్యతిరేకతను తమకు అనుకూలంగా మలచుకునే రీతిలో గట్టి వ్యూహాలను అమలు చే యాలి. ఒకవేళ 2029లో జమిలి ఎన్నికలు ప్రకటిస్తే జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్‌లను ఎదుర్కొనడం బీఆర్ఎస్‌కు కష్టమవుతుంది. ప్రాంతీయ పార్టీలతో పోలిస్తే జాతీయ పార్టీల వనరు లు మరింత బలంగా వుండటమే ఇందుకు కారణం. మొత్తంమీద చెప్పాలంటే బీఆర్ఎస్‌కు సం స్థాగతమైన క్షేత్రస్థాయి బలం బాగా వుంది. కానీ తిరిగి అధికారంలోకి రావడమనేది అనేక కారకాలపై ఆధారపడివుంటుందనేది సుస్పష్టం.

కాంగ్రెస్‌పై అవినీతి ఆరోపణలు బాగా వస్తున్నాయి. ముఖ్యంగా బీజేపీ నాయకుడు, కేంద్రమంత్రిబండి సంజయ్ కాంగ్రెస్‌ను ఇప్పటికే "టీ4సీ" అని పిలుస్తున్నారు. అంటే "తెలంగాణ కరప్షన్, కలెక్షన్, కమిషన్ కాంగ్రెస్" అని ఆయన పెట్టిన ముద్దుపేరు! ముఖ్యంగా కొందరు మంత్రులు, ఐఏఎస్ ఆఫీసర్లు కుమ్మక్కయి యదేచ్ఛగా అవినీతికి పాల్పడుతున్నారన్నది ఆయన చేస్తున్న ప్రధాన ఆరోపణ. థర్మల్ విద్యుత్ కేంద్రం టెండర్లలో రూ. 50వేల కోట్ల అవినీతి జరిగిందని హరీష్‌రావు ఆరోపిస్తున్నారు. ఈ మొత్తంలో 30% నుంచి 40% వరకు కమిషన్ల రూపంలో మింగేశార న్నది ఆయన చేస్తున్న ప్రధాన ఆరోపణ. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఏడు మున్సిపల్ కార్పొరేషన్లలో రూ. 250కోట్ల మేర అవినీతి జరిగిందని బీజేపీ ఏకంగా గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. నేషనల్ హెరాల్డ్ కేసును ఎదుర్కొనేందుకు పార్టీకి అసరమైన నిధులను రేవంత్‌రెడ్డి సమకూర్చి ఇందుకు ప్రతిగా రాజకీయ పదవుల విషయంలో తన ఆధిపత్యం కొనసాగేగా చూసుకున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అయితే బీజేపీ లేదా బీఆర్ఎస్‌లు చేస్తున్న ఈ అవినీతి ఆరోపణలను పట్టణ స్థానిక ఎన్నికల్లో ప్రజలు పూర్తిగా పట్టించుకోలేదనే చెప్పాలి. ఒకవేళ పూర్తిగా పట్టించుకున్నట్లయితే కాంగ్రెస్‌కు 1537 వార్డులు వచ్చివుండేవి కావు. ఒకవేళ అసలు పట్టించుకోకపోతే ఇంకా మరిన్ని స్థానాలను కైవసం చేసుకొని వుండేది. కేవలం 50% కంటే కొద్దిగా మాత్రమే గెలిచిందంటే విపక్షాల ప్రచారం, ప్రజల్లో కొంతమేర ప్రభావం చూపిందనేగా అర్థం! ఇదే సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ సమయంలో జరిగిన అవినీతిని ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులపై విమర్శల దాడులకు దిగారు. అంతేకాదు తమ ప్రభుత్వా న్ని "అవినీతిపై పోరాటం చేస్తున్న క్రూసేడర్"గా ప్రజల్లో ముద్ర వేసేందుకు ప్రయత్నించారు.

గ్రామీణ ప్రాంత ఓటర్లు సంక్షేమ పథకాల అమలుపై, పట్టణ ఓటర్లు రాజకీయ అవినీతి, కమిషన్లపై ప్రధానంగా దృష్టిపెడతారు. బీజేపీ ఈ రెండు అంశాలను బాగా కనెక్ట్‌చేసి ప్రజల్లోకి తీసుకెళ్ల గలిగితే దీని ప్రభావం రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికలపై అదేవిధంగా 2029 జమిలి ఎన్నికలపై తప్పకుండా వుండి తీరుతుంది.

తెలంగాణ ఆదాయం జాతీయ కాంగ్రెస్‌కు "ఏటీఎం" మాదిరిగా ఉపయోగపడుతున్నదని విప క్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ నిధులను అభివృద్ధి పనులకు ఉపయోగిస్తే రాష్ట్ర పరిస్థితి మరో స్థా యిలో వుండేదని అవి స్పష్టం చేస్తున్నాయి. ఇందుకు రాష్ట్రంలో పడకేసిన మౌలిక సదుపాయాల కల్పనను ఉదాహరణగా చూపుతున్నాయి. పునరుద్ధానం కోసం యత్నిస్తున్న బీఆర్ఎస్ ఈ అవి నీతిని "తెలంగాణ ఆత్మగౌరవానికి" ముడిపెట్టి బలంగా ముందుకు సాగితే ఫలితం వుండవచ్చు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం విచారణలు, లీగల్ కేసులపై (నేషనల్ హెరాల్డ్ కేసు, ఈడీ దాడులు) ప్రభుత్వం అనివార్యంగా దృష్టిపెట్టడంవల్ల వరిపాలన దెబ్బతింటోంది. పాలనాపరమైన ఈ అంతరాన్ని 2028 అసెంబ్లీ ఎన్నికల నాటికి విపక్షాలు ప్రజల్లో బాగా నాటగలిగితే, ప్రభుత్వ వ్యతిరేక తకు ఇది కూడా తోడవడం లాభిస్తుంది.

ఏతావాతా చెప్పొచ్చేదేమంటే రేవంత్ దూకుడును అడ్డుకోవడానికి విపక్షాలు అందుకు దీటైన ప్రణాళికలు వేస్తూ ముందుకెళ్లడం తప్ప మరోమార్గంలేదు. దీన్ని ఎంతమేర రాబోయే ఎన్నికల నాటికి విపక్షాలు అందిపుచ్చుకోగలుగుతాయన్నది వేచిచూడాలి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి



**కలెక్టర్‌రాహుల్‌శర్మ, డ్రైవ్:**10వ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో 10 వ తరగతి పరీక్షలు నిర్వహణపై విద్యాశాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, వైద్య, సమాచార, పంచాయతి రాజ్, రవాణా, విద్యుత్తు, ఆర్టీసీ, ట్రెజరి, పోస్టల్, మున్సిపల్ అధికారులతోసమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 2026లో పరీక్షలు నిర్వహణకుతెలంగాణ ప్రభుత్వ పరీక్షల నియంత్రణాధికారి, హైదరాబాద్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలు 14-03-2026 నుండి 16-04-2026 వరకు జరుగనున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు.పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా చర్యలు, రవాణా సౌకర్యాలు, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ప్రశ్నాపత్రాల రవాణా భద్రత తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ బందోబస్తు మధ్య ప్రశ్న, జవాబు పత్రాలు తరలించాలని సూచించారు. జిల్లాలో 21 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహణకు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పర్యవేక్షణకు ఫ్లైయింగ్ స్కాడ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని,144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అత్యవసర సేవలకు వైద్య కేంద్రాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని, అలాగే 108 వాహనాలు, ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వార్డులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి అనువుగా అదనపు బస్సులు నడపాలని తెలిపారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, డీఈఓ రాజేందర్, వైద్యాధికారి మధుసూదన్, ఆర్టిఓ సంధాని, ఆర్టీసీ డిఎం ఇందు, డిపిఓ శ్రీలత, విద్యుత్, పోస్టల్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక సమస్యలు, తాగునీటి ఎద్దడిని తక్షణమే పరిష్కరించాలి ఆంజనేయులు సాగర్



**శేరిలింగంపల్లి,నేటిధాత్రి:**అంజయ్య నగర్ కాలనీలోని స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, డివిజన్‌లోని పలు బస్తీల్లో నెలకొన్న తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం సైబరాబాద్ మున్సిపల్ అధికారులను కలసి 'ప్రజావాణి'లో ఆయన వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ.. గత కొన్ని ఏళ్లుగా స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా శుభ్రత లోపం, సరైన లైటింగ్ లేకపోవడం, రోడ్లు మరియు నీటి సదుపాయం లేకపోవడంతో అంత్యక్రియల సమయంలో జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారుల నిర్లక్ష్యం వీడి స్మశాన వాటికను తక్షణమే అభివృద్ధి చేయాలని కోరారు.వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టాలి:రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని సిద్దిక్ నగర్, బంజారా బస్తి, పీజేఆర్ నగర్, రాజీవ్ నగర్, గుల్షన్ నగర్ తదితర బస్తీలలో నీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని ఆయన కోరారు. అదనపు ట్యాంకర్లను ఏర్పాటు చేసి, నిరంతరాయంగా తాగునీటిని సరఫరా చేయాలని అధికారులను కోరారు. ప్రజల మౌలిక అవసరాల పట్ల అధికారులు సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.?ఈ కార్యక్రమంలో సిద్దిక్ నగర్ కాలనీ జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, నాయకులు సంతోష్, రాము, శ్రీను, భాస్కర్ రెడ్డి, జి. నరసింహ, తిరుపతయ్య సాగర్, రామకృష్ణ, భీం సాగర్, రాజేందర్ రెడ్డి, వీరేష్, విజేందర్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాను వెంటనే విడుదల చేయాలి

బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చింతకుంట సాగర్



**చందుర్తి, నేటిధాత్రి:**ఏసంగి వరి నాట్లు పూర్తి అయి రోజులు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను విడుదల చేయడంలో జాప్యం చేయడం తగదు అని ఇప్పటికైనా భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని, చందుర్తి మండల బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చింతకుంట సాగర్ అన్నారు రైతుల పక్షపాతి అని చెప్పుకునే ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని 2 లక్షల రుణమాఫీ సైతం పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు .లేని పక్షంలో రానున్న రోజుల్లో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని పేర్కొన్నారు.

# గెజిటెడ్ సంఘండైరీ క్యాలెండర్‌ను ఆవిష్కరణ



**కలెక్టర్ రాహుల్ శర్మ ,డ్రైవ్:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రూపొందించిన 2026 సంవత్సరానికి సంబంధించిన డైరీ క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం కలెక్టర్ చాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం బాధ్యులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా వైద్య శాఖ అధికారి ఆధ్వర్యంలో సీపీఆర్ (సిపిఆర్) పై అవగాహన కార్యక్రమాన్ని పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించేందుకు సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండడం ఎంత ముఖ్యమో వివరించారు.అదేవిధంగా, ఉద్యోగులు ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో ఎస్బిఐ ద్వారా లభించే బెనిఫిట్స్ గురించి ఎల్డీఎం సమగ్రంగా వివరించారు. సంబంధిత ఆర్థిక సదుపాయాలు, బీమా ప్రయోజనాలు ఇతర సహాయక పథకాలపై సమగ్రంగా వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 2026 డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ టీజీఓలు రూపొందించిన ఈ డైరీ ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగులకు అవసరమైన ముఖ్యమైన జి.ఓలు, జిల్లా స్థాయి అధికారుల సంప్రదింపుల వివరాలు వంటి సమాచారాన్ని డైరిలో సమగ్రంగా పొందుపరచడం అభినందనీయమని అన్నారు. ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర సమాచారం అందుబాటులో ఉంచినందుకు సంఘ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, టిజిఓ జిల్లా అధ్యక్షులు విజయలక్ష్మి, కార్యదర్శి సునీల్ కుమార్, సహ అధ్యక్షులు మహమ్మద్ సంధాని, కోశాధికారి అజహర్ షరీఫ్, వైస్ ప్రెసిడెంట్స్ శ్రీనివాస్, సంతోష్ కుమార్, మల్లీశ్వరి, మధుసూదన్, శ్రీనివాస్, డాక్టర్ వెంకన్న, సమ్మయ్య, జాయింట్ సెక్రటరీలు రామచందర్, ఫణిభూషణ్, స్వాతి, బాపూరావు, రాధికా రెడ్డి, సురేందర్, పబ్లిసిటీ సిటీ సెక్రటరీ గోపాలకృష్ణ మూర్తి, కల్చరల్ సెక్రటరీ ఎం. రాజేందర్, స్పోర్ట్స్ సెక్రటరీ భరత్ ఆనంద్, ఈసీ మెంబర్లు ఇందిర, మల్లయ్య, జీవన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ ఎస్ టిటీంలో పనిచేసిన వీడియో గ్రాఫర్ల కష్టాలు



**పరకాల,నేటిధాత్రి:** నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎఫ్ఎస్టి టీంలో వీడియో గ్రాఫర్లు గా గత సర్పంచ్ ఎలక్షన్లో ఎఫ్ ఎఫ్ ఎస్ టి ఫస్ట్ షిఫ్టు,సెకండ్ షిఫ్ట్ నిద్రాహారాలు లేకుండా ఎంతో శ్రమించి కష్టపడి పనిచేసిన వారికి ఎంపీడీవో ఆఫీస్ చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన రావలసిన డబ్బులు ఎఫ్ఎస్ టి వీడియో గ్రాఫర్లకు రావడం లేదని అధికారులు ఆలస్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్గనైజర్ కొడెపాక భాస్కర్ మాట్లాడుతూ ఈ సమస్య కు తక్షణమే అధికారులు స్పందించి సమస్య పరిష్కరించి పని చేసిన ఫోటో గ్రాఫర్లకు డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేసారు.

# డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద సమస్యలను పరిష్కరించాలని వినతి



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి ఒకటో వార్డు లోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ ఇండ్లకు సంబంధించిన లబ్ధిదారులు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 200 మంది లబ్ధిదారులకు అందచేసి సుమారు 4 నెలలు గడుస్తున్నప్పటికీ, లబ్ధిదారు అ ఇండ్లలోకి వెళ్లాలంటే ముఖ్యంగా మంచినీరు, త్రాగునీరు సౌకర్యం లేదని, వాటికి సంబంధించి 4 కమర్షియల్ మీటర్లు ఏర్పాటు చేయాలని, అంతర్గత సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని, మంజూరైన ఇండ్లలో ఎవరు లేక పోవడంతో అల్లరి మూకలు అ ఇండ్లకు ఉన్న అద్దాలను పగల కొడుతున్నారని, మందు బాబులకు అడ్డాగా మారిందని, పిచ్చి మొక్కలు బాగా పెరిగాయని వాటన్నిటిని తొలగించి శుభ్రపచరలని కమిషనర్ కి వివరించారు. వీలైనంత తొందరగా పైన ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు దండు సదానందం, బిసా శ్రీనివాస్, కారుకూరి శ్రీనివాస్, మారపల్లి నరేష్, పటేల్ నరసమ్మ, ఆకునూరి ఎల్లాబాయ్, దొంగరి మాధవి, గడ్డం ప్రభ, నల్ల సరిత, పాల్తి సౌజన్య, సత్యవతి తదితరులు పాల్గొన్నారు

# పి-4 బంగారు కుటుంబం పథకం థింక్ గ్యాస్ ఆధ్వర్యంలో సిఎన్‌జీ ఆటో పంపిణీ చేసిన

జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్...



**తిరుపతి,నేటిధాత్రి:**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి-4 లో భాగంగా బంగారు కుటుంబం పథకం కింద, స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించే దిశగా తిరుచ్చానూరు ప్రాంతానికి చెందిన మంగమ్మ కుమారుడు శరవణకు, థింక్ గ్యాస్, సంస్థ ఆధ్వర్యంలో స్పాన్సర్ చేసిన సిఎన్‌జీ ఆటోను సోమవారం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పి-4 బంగారు కుటుంబం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. థింక్ గ్యాస్ వంటి కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని చెప్పారు.సిఎన్‌జీ వాహనాల వినియోగం వల్ల పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు లభించడంతో పాటు, ఇంధన వ్యయం తగ్గి లబ్ధిదారులకు ఆర్థిక లాభం చేకూరుతుందని కలెక్టర్ వివరించారు. ఈ అవకాశాన్ని శరవణ కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకుని తన కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని తెలిపారు,శరవణ మాట్లాడుతూ, పి-4 బంగారు కుటుంబం పథకం ద్వారా తనకు స్వయం ఉపాధి కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ మరియు థింక్ గ్యాస్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి మురళీమోహన్, థింక్ గ్యాస్ ప్రతినిధులు ప్రసాద్, చాణక్య సంబంధిత అధికారులు, శరవణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# కామ్రేడ్ యాస వెంకటనారాయణ ఆశయాలను కొనసాగిద్దాం

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి బూర్కా బుచ్చి రాములు



**కొత్తగూడ, నేటిధాత్రి:**సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఏఐకేఎంఎస్ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కా,,యాస.వెంకటనారాయణఇటీవల కాలంలో అనారోగ్యంతో మరణించడం జరిగింది.తన మరణం ఉద్యమానికి కుటుంబానికితీరని లోటుగా భావిస్తూ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ పిలుపులో భాగంగా సోమవారం కొత్తగూడ మండల కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో పార్టీ డివిజన్ నాయకులు శ్రీశైలం అధ్యక్షతన సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కామ్రేడ్ బూర్కా బుచ్చి రాములు మాట్లాడుతూ కామ్రేడ్ వెంకటనారాయన అత్యంత క్రమశిక్షణ కలిగిన నాయకుడు ,నీతిగా నిజాయితీగా ప్రజల పక్షాన తూది వరకు పోరాడిన సీనియర్ నేత . విప్లవం పట్ల అంకితభావం పార్టీ అభివృద్ధి కోసం తపన,పని చేయాలనే ఆత్రుత కాని సహకరించని ఆరోగ్యం ఈ రెండింటి మధ్య ఎంతో మనోవేదన అయిన చివరి క్షణం వరకు తన శక్తి మేరకు పార్టీ బాధ్యతలను తన భుజస్కంధాల మీద మోసిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ వెంకటనారాయన అలాంటి కామ్రేడ్ నేడు భౌతికంగా మన నుండి దూరం కావడం ఎంతో బాధాకరం తన మృతికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తూ కామ్రేడ్ వెంకటనారాయనన్న ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క సంతాప సభ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఐఎఫ్టియు తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ మరియు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న, మోటార్ యూనియన్ రాష్ట్ర నాయకులు భూక్య రామ్ సింగ్, తోలెం నిర్మల, ఈసం సారన్న, లూనావత్ రాజేందర్, భూక్య పూర్ణ చందర్, మంగన్న, రాయుడు, మద్దెల వెంకటేశ్వర్లు, కాసర్ల నాగేష్, బానోత్ మోహన్, రామ్ ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్

మున్సిపల్ ఎన్నికలల్లో డ్రామా నడిపించారు..
డ్రామాలతో కాలం గడుపుతున్న సిఎం రేవంత్......
మండిపడ్డ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్..........

**హైదరాబాద్, నేటిధాత్రి:** సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ విమర్శించారు. మున్సిపల్ ఎన్నికలు మొత్తాన్ని ఒక డ్రామా నడిపించారని అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మెతుకు ఆనంద్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ ఒక్క రోజూ మున్సిపాలిటీల అభివృద్ధి గురించి చెప్పలేదని సంజయ్ అన్నారు. ప్రజాస్వామ్యాన్ని నమ్ముకున్న వ్యక్తిగా, ఒక డాక్టర్‌గా, రాజ్యాంగాన్ని నమ్ముకున్న వ్యక్తిగా అన్ని వాస్తవాలను ప్రజల ముందు పెడుతున్నానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ముందు మా నాయకుడు హరీశ్‌రావు సిట్ పేరుతో నోటీసులు ఇచ్చి మొదటి డ్రామాకు తెరలేపారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమైనా ఉందా అంటే మన్ను లేదు మశానం లేదని అన్నారు. దావోస్ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విహార యాత్రకు చేశాడని.. మొత్తం 12 రోజుల పాటు వెళ్లిన ముఖ్యమంత్రి , దావోసు నుండి తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు గురించి చెప్పలేదని పేర్కొన్నారు. పెట్టుబడులపై మంత్రి శ్రీధర్ బాబు అయినా మాట్లాడతాడని అనుకుంటే ఆయన కూడా మాట్లాడలేదని చెప్పారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనను విహార యాత్ర అంటున్నామని విమర్శించారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా తెలంగాణ జాతిపిత అయిన కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులిచ్చి రెండో డ్రామాకు తెరలేపారని సంజయ్ మండిపడ్డారు. ప్రజల దృష్టి మరల్చడంలో రేవంత్ రెడ్డి ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు ఉన్నప్పుడు మున్సిపాలిటీల్లో సభలు నిర్వహిస్తాడని.. మున్సిపల్ ఎన్నికలు ఉన్నప్పుడు గ్రామ పంచాయతీలో సభలు నిర్వహిస్తాడని చెప్పారు. ఏదో ఒక రకంగా ప్రజలను రేవంత్ రెడ్డి మభ్య పెడుతున్నాడని మండిపడ్డారు. ఇతర పార్టీలతో అంటకాగేది రేవంత్ రెడ్డి అని.. కానీ బీఆరఎస్‌కు బీజేపీకి లింక్ పెడుతున్నారని విమర్శించారు. వీణా వాణి గురించి నీచంగా మాట్లాడిన వ్యక్తి రేవంత్ రెడ్డి అంటూ ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రానికి ముమ్మాటికి జాతిపిత కేసీఆరే అని స్పష్టం చేశారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని.. తగిన సమయంలో రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమని సంజయ్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసే వరకు కేసీఆర్ ను తిట్టడం తప్పా, అభివృద్ధి గురించి మాట్లాడడం లేదని తెలిపారు. తప్పులు చేస్తే చెప్పండి అని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ప్రతిరోజు తప్పులు చేస్తూనే ఉన్నాడని పేర్కొన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్ష బీఆరఎస్ పార్టీకి సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో నిజాయితీగా ప్రజల సమస్యల పై చర్చ చేయాలన్నారు. ఈ బడ్జెట్ లో మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు ఇస్తామని చెప్పిన హామీలకు నిధులు కేటాయించకపోతే వారందరూ కలిసి కాంగ్రెస్‌కుబుద్ధి చెప్పడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో రేవంత్ రెడ్డికి ఫేవరేట్ సబ్జెక్ట్ అయిన రియల్ ఎస్టేట్ గురించి మాట్లాడుదామని తెలిపారు. సమావేశాలకు వచ్చే ముందు దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలుసుంటే బావుంటుందని రేవంత్ రెడ్డిపై సెటైర్లు వేశారు. ఎట్టకేలకు దేవాదుల ప్రాజెక్టు దగ్గరకు వెళ్లినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు శ్రీరామ రక్ష అని రేవంత్ రెడ్డికి తెలుసు అని సంజయ్ అన్నారు. అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ చేయాల్సిందేనని తెలిపారు. బడ్జెట్ సమావేశాల్లో మాకు మైక్ ఇవ్వమని చెప్పండి, జలాల పై చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజిని లాంటి వాడు, ఆయన చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని విమర్శించారు. ఈసారి అయిన అసెంబ్లీనీ గౌరవించి ప్రతిపక్ష బీఆరఎస్ పార్టీకి మాట్లాడే అవకాశం ఇవ్వాలని సూచించారు. పార్టీ మారారని ఆసిఫాబాద్ మున్సిపల్ కౌన్సిలర్‌పై అనర్హత వేటు వేశారని సంజయ్ తెలిపారు. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినా స్పీకర్ వారిపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ కు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ మారిన ఎమ్మెల్యేలు ప్రచారం చేసినా చర్యలు తీసుకోలేదని అన్నారు.

# నష్ట పరిహారం అందించాలని వినతి



**నిజాంపేట,నేటిధాత్రి:** రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా తమ ఇల్లును కోల్పోయామని నష్టపరిహారం అందివ్వాలని నిజాంపేట మండలం నస్కల్ గ్రామానికి చెందిన తీగల స్వామి గౌడ్ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత కొన్ని నెలల క్రితం గ్రామంలో రోడ్డు విస్తరణలో తమ ఇంటిని కోల్పోయామని తమకు నష్టపరిహారం అందివ్వాలన్నారు.

# సర్పంచుల.ఫోరం ఆధ్వర్యంలో కలెక్టర్.కి.వినతిపత్రం



**తంగళ్ళపల్లి,నేటిధాత్రి....** తంగళ్ళపల్లి మండలం సర్పంచుల ఫోరం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో .కలెక్టర్కు వినతిపత్రవినతి. ఇట్టి విషయమై తంగళ్ళపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఉన్న .కాలేశ్వరం 11.వ .ప్యాకేజీ కాల్వ పనులు పూర్తి .చేయనందున. కాలేశ్వరశీ .ప్రాజెక్టు ఎల్ ఎం సి. 11/6. 11/5. 11/4. సంబంధించిన కాలువ పనులపై కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనికి సంబంధించి గౌరవనీయులైన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్. చొరవ తీసుకొని అసంతృప్తిగా ఉన్నకాలేశ్వరం.ప్రాజెక్టు కాలువ .పనులను పూర్తి చేసి తంగళ్ళపల్లి మండలంలో పలు గ్రామాలకు .కాలేశ్వరం ప్యాకేజీ పనులు పూర్తిచేసి కాలువ నీటి ద్వారా. రైతులను ఆదుకోవాలని. దయచేసి వెంటనే రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ . తీసుకొనికాలేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ కాలువల ద్వారా రైతులకు నీరు అందించే విధంగా పనులు చేపట్టే విధంగా సంబంధిత అధికారులతో చర్చ జరిపి నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని మండలంలోని పలు గ్రామాల రైతుల తరఫున సర్పంచులు కలెక్టర్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో. తంగళ్ళపల్లి మండల. సర్పంచుల .ఫోరం అధ్యక్షులు పూర్మాని రాజశేఖర్ రెడ్డి. బస్వాపూర్. రామన్న పల్లె సర్పంచ్ ఆత్మకూరు జ్యోతి. అనిల్. అంకుసాపూర్ సర్పంచి అంచ శ్రీనివాస్ రెడ్డి.లక్ష్మీపూర్ సర్పంచ్ నాయిని సాయి కృష్ణ గౌడ్. పాపాయిపల్లి. సర్పంచ్ చెన్నవేనీ.పరశురాములు. ఉప సర్పంచ్ గణపురం శ్రీనివాస్. రామనపల్లె యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి ముందటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# వార్డ్ సభ్యులకు ప్రారంభమైన శిక్షణ తరగతులు



**జైపూర్,నేటిధాత్రి:** జైపూర్ మండలంలోని రైతు వేదిక ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులకు శిక్షణా కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు.సోమవారం టిఓటి ల ద్వారా గ్రామ పంచాయతీ పరిపాలన,స్థానిక సంస్థల బాధ్యతలు,అభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం,ఆర్థిక నిర్వహణ, పాలన పారదర్శకత,గ్రామ సభల నిర్వహణ,శానిటేషన్,ప్రభుత్వ పథకాల అమలు వంటి వివిధ అంశాలపై వార్డ్ సభ్యులకు సమగ్రంగా శిక్షణ ఇవ్వడం జరిగింది.మొదటి విడతగా ఫిబ్రవరి 23 నుండి ఫిబ్రవరి 27 వరకు 10 గ్రామ పంచాయతీల వార్డ్ సభ్యులకు శిక్షణ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.రెండవ విడతగా మార్చి 4 నుండి మార్చి మూడవ తేదీ వరకు మరో 10 గ్రామ పంచాయతీల వార్డ్ సభ్యులకు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా పంచాయతీ అధికారి డి.వెంకటేశ్వరరావు హాజరై,నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని వారు సూచించారు .ప్రజలతో సమన్వయం ,పారదర్శకత,బాధ్యతాయుత పరిపాలన అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.సత్యనారాయణ గౌడ్,మండల తహసీల్దార్ వనజా రెడ్డి,మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు,సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి,టిఓటి లు సురేశ్,రమేష్,దేవేందర్,సురేశ్ లు,పంచాయతీ కార్యదర్శులు ,మండలంలోని వివిధ గ్రామాల వార్డ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మౌనిక ఆత్మకి శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ



**భూపాలపల్లి ,నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రం లో అంబేద్కర్ చౌరస్తా వద్ద నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో.. ఫిబ్రవరి 18 వ తారీఖున అగ్రకుల రెడ్లు... రజక కులస్తులైన నలుగురు సోదర సోదరీమణులపై దాడి చేయడం జరిగింది ఒక మాదిగ స్త్రీపై దాడి చేయడం జరిగింది. అదే క్రమంలో రెండు నెలల పసిపాపని కాలితో తన్ని చంపడం జరిగింది. ఈ ఘోరమైన సంఘటనని ఖండిస్తూ చనిపోయిన మౌనిక ఆత్మ శాంతి కోసం... బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆ ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా వివిధ ప్రజాసంఘాలు సంయుక్తంగా కొవ్వొత్తుల ర్యాలీని భారీ ఎత్తున నిర్వహించడం జరిగింది...అదే విధంగా అగ్రకుల రెడ్ల దిష్టిబొమ్మ ను దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కన్వీనర్ క్యాతం మహేందర్ మాట్లాడుతూకుమ్మెర గ్రామంలో దాడి చేసిన రెడ్లశీదరిపై బలమైన సెక్షన్స్ అన్ని పెట్టి కేసును బలంగా నడిపించాలని వారికి సరైనటువంటి శిక్ష వేయకుంటే ప్రజల మధ్యన అహంకారపు రెడ్లకు సరైన బుద్ధి చెప్తామని హెచ్చరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర డిజిపి వెంటనే స్పందించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి శిక్షించాలని మౌనిక కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్సగ్రేషియా చెల్లించాలని వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కో -కన్వీనర్స్ జోగు బుచ్చన్న చిలుక సమ్మయ్య, పిల్లి క్రాంతి కుమార్, పిక్కల సారయ్య,రఘువరన్ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కో-ఆర్డినేటర్ కొత్తూరి రవీందర్ సిపియుఎస్ ఐ వావిలాల లక్ష్మణ్ చంద్రగిరి శంకర్ భూపాలపల్లి రజక సంఘం అర్బన్ అధ్యక్షులు వైనాలా శోభన్ బాబు,గోపరాజు రాజు ప్రధాన కార్యదర్శి, నాంపల్లి కుమార్, చిలకాని రమేష్,ఫైండ్ల రఘు, వైనాలా శంకర్, ఫిట్ సెక్రటరీ సమ్మన్న, , ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కోశాధికారి శీలపాక నాగరాజు, నాయకులు పుల్ల అశోక్, కొయ్యాడ రమేష్,చెన్నూరి నరసింహ, బోయిని ప్రసాద్, బండారి దశరథం, జేఏసీ నాయకులు బొజ్జపెల్లి మహర్షి, రేణుకుంట్ల అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మల్లికార్జున స్వామి కళ్యాణం

## అలియాబాద్, తుర్కపల్లి మల్లన్నను దర్శించుకున్న చైర్ పర్సన్



**మేడ్చల్,నేటిధాత్రి:** పోతరాజుల వీరంగాలు, శివసత్తుల పూనకాల మధ్య డిల్లం బల్లం దరువుల అగ్నిగుండాలతో మల్లికార్జున స్వామి కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది. అలియాబాద్ మునిసిపల్ పరిధిలోని అలియాబాద్, తుర్కపల్లి ల్లో మల్లన్న జాతర సందర్భంగా అలియాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుంకి రమేష్ తో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మున్సిపల్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మల్లన్న ను కోరారు. ముందుగా స్వామి వారి కళ్యాణం, అగ్ని గుండాలు, పటాలు, శివాసత్తుల పూనకాలు, బోనాల సమర్పణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గాదె వెంకటేష్, గూదే వెంకటేష్, గుర్క కుమార్, గురకాల దీప సాయికృష్ణ, ముద్దం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తంటాం యాదగిరి, గొలిపల్లి ఉపేందర్ రెడ్డి, యాదవ సంఘం, కురుమ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పసిపాపను చంపిన రెడ్ల కులస్తులపై మర్డర్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి.

## అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్.



**చిట్యాల, నేటిదాత్రి:** నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో చాకలి కులస్తులపై అగ్రకుల అహంకారపు రెడ్ల కులస్తులు చేసిన దాడిలో 2 నెలల పసిపాపను తన్ని చంపిన రెడ్ల కులస్తులపై మర్డర్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం డిమాండ్ చేస్తుంది.చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నే యుగేందర్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య మాట్లాడుతూ.. నాగూర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో సంఘటన జరిగి 5 రోజులు కావస్తున్న ఇంతవరకు నిందితులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోకపోవడం బాకరమన్నారు. సంబంధించిన అధికారులు మర్డర్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనను అంబేద్కర్ యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఇంతవరకు దళితులపై మహిళలపై జరిగిన సంఘటనలు కాక ప్రస్తుతము బిసి కులస్తులపై కూడా జరగడం సిగ్గుచేటు అన్నారు చాకలి కులస్తులతోపాటు దళిత మహిళపై చేసిన దాడిలో రెండు నెలల పసిపాపను అహంకారంతో తన్ని చంపారని పసిపాప మౌనిక కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అలాగే వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి వారి కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు . లేనియెడల భారీ ఎత్తున దశల వారీగా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వమే చూడాలన్నారు..ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు పాముకుంట్ల చందర్ పాల్గొన్నారు

# డీఫ్లోరైడ్ ప్రాజెక్టును పునరుద్ధించి తాగునీటి సమస్య తీరుస్తా

## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

## డీఫ్లోరైడ్ ప్రాజెక్టుపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా



**నర్సంపేట,నేటిధాత్రి:** నర్సంపేట నియోజకవర్గంలో ఉన్న డీఫ్లోరైడ్ ప్రాజెక్టును పునరుద్ధరణ చేపట్టి ప్రజల తాగునీటి సమస్య తీరుస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చారు.వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని అశోక్ నగర్ డీఫ్లోరైడ్ ప్రాజెక్టుపై సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్థానిక క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇటీవలే డీఫ్లోరేడ్ ప్రాజెక్టుపై అసెంబ్లీలో ప్రస్తావించడం ప్రాజెక్టును పునరుద్ధించేందుకు కావాల్సిన నిధులు సుమారు రూ. 12 కోట్ల నుండి 25 కోట్ల వరకు నిధులు అవసరం కాగా నిధులు మంజూరు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అవి త్వరలోనే నిధులను మంజూరు చేయించి ప్రాజెక్టును పునరుద్ధించి నర్సంపేట తాగునీటి సమస్య తీరుస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అదే విధంగా ప్రాజెక్టు కేటాయించిన భూమి అక్రమానికి గురికాకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తుచేశారు.ప్రాజెక్ట్ నీటి సామర్థ్యాన్ని పెంచేందుకు దూ సముద్రం చెరువు నుండి, అదే విధంగా ఎగువన ఫారెస్ట్ లో కురిసే వర్షపు నీటిని కాలువల ద్వారా నీటిని ప్రాజెక్టు చేర్చి నీటి సామర్థ్యం పెంచి నిత్యం నర్సంపేట ప్రజలకు నీరు అందించేందుకు త్వరలోనే చర్యలు చేపడతానని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు

## 24,657 మంది విద్యార్థులకు 123 పరీక్షా కేంద్రాలు సిద్ధం

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



**జహీరాబాద్ ,నేటిధాత్రి:** జిల్లాలో నిర్వహించనున్న పదవ తరగతి వార్షిక ప్రజా పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారి పి. ప్రావీణ్య ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పరీక్షల ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్షించారు.మార్చి 14 నుంచి ఏప్రిల్ 15 వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 24,657 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, వారి కోసం 123 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.విద్యార్థులు నిర్ణీత సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా తగిన అవగాహన కల్పించాలని సూచించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు అమలు చేసి, తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో సమీపంలోని నకలు యంత్రాల కేంద్రాలను మూసివేయాలని స్పష్టం చేశారు.ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స సదుపాయం తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రతి కేంద్రంలో శుభ్రత కార్మికుడిని నియమించి మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.విద్యార్థులకు రవాణా సౌకర్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష సమయాలకు అనుగుణంగా రాష్ట్ర రహదారి రవాణా సంస్థ బస్సులు నడపాలని సూచించారు. మండల విద్యాధికారులు ముందస్తుగా పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి అన్ని మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని తెలిపారు.ప్రశ్నాపత్రాలు, సమాధాన పత్రాలను కట్టుదిట్టమైన భద్రత మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ దూరవాణులను అనుమతించరాదని స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ పరీక్షలను అత్యంత బాధ్యతతో నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మధ్యస్థ విద్యాధికారి గోవిందురామ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంత్ రావు, పోలీసు, రహదారి రవాణా, తపాలా, విద్యుత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతర గోడ పత్రిక విడుదల



**జహీరాబాద్ ,నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా, న్యాల్కల్ మండలం, హద్నూర్ గ్రామంలోని ఈస్టర్ గుట్ట వద్ద మార్చి 6, 7, 8 తేదీలలో నిర్వహించనున్న క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతరకు సంబంధించిన గోడ పత్రికను ఆదివారం హద్నూర్ క్రైస్తవ సంఘ పెద్దలు మరియు యువకులు ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ, వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఈ ఉజ్జీవ కూటముల్లో పాల్గొని ఆత్మీయంగా బలపడాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా విశ్వాసం, ఐక్యత, ప్రేమ మరింత బలపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హద్నూర్ మెథడిస్ట్ సంఘ కాపరి సర్కిల్ ఇంచార్జ్ రెవ. జార్జి అబ్రామ్ తో పాటు సంఘ పెద్దలు, యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ క్రైస్తవ ఉజ్జీవ కూటముల జాతరలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేవుని ఆశీర్వాదాలు పొందాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు.

# ముందస్తు అరెస్టులు



**తంగళ్ళపల్లి నేటిధాత్రి....** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో తంగళ్ళపల్లి పోలీసులు ఆశ వర్కర్ ను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల. జీతాలను కొద్దిరోజులుగా ప్రభుత్వపరంగా రాకపోవడంతో ఈరోజు ఆశ వర్కర్ల రాష్ట్రస్థాయి పిలుపుమేరకు. సీఎం కార్యాలయం మునకు. వెళ్లి తమ నిరసన తెలియజేయాలని పిలుపుమేరకు ఈరోజు హైదరాబాద్కు బయలుదేరుతున్న ఆశ వర్కర్లను. ముందస్తుగా అరెస్టు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ. కొన్ని సంవత్సరాలుగా. ఆశా వర్కర్లుగా. ప్రభుత్వ కార్యక్రమాల్లో. ఎన్నికల సమయంలో. ముఖ్యంగా వైద్య పరంగా. గర్భిణీ స్త్రీలకు దగ్గరుండి వైద్యం చేయిస్తూ ఏ సమయంలో అయినా అత్యవసరంలో వారికి వైద్యం అందించడంలో ముందు ఉంటూ ఏ రాత్రి అయినా పగలు అయిన ప్రజల ఆరోగ్య పరంగా పనిచేస్తూ రాష్ట్రంలో అన్ని రకాలుగా. ప్రభుత్వ అధికారులతో ప్రజలతో మమేక్యంగా ఉంటూ ఏ సమస్య వచ్చిన ముందుండి. ప్రతి ఎన్నికల సమయంలో మా వంతుగా. సేవలందిస్తూ ప్రజలకు ఎల్లవేళలా 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తున్న మమ్మల్ని ప్రభుత్వం గుర్తించి. అన్ని రకాల బీమా సౌకర్యాలు కల్పించి సమయానికి జీతాలు అందే విధంగా. మా హక్కుల సాధనకై మేము ఈరోజు చలో హైదరాబాద్ తరలి వెళ్తున్న సందర్భంలో ముందస్తుగా మమ్ములను అరెస్టు చేయడం చాలా బాధాకరమని. సందర్భంగా తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ శీ. మమ్మల్ని గుర్తించి మాకు అన్ని సహాయ సహకారాలు అందించి మమ్మల్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా ఆశ వర్కర్ల తరపున .మేమందరము. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ అధికారులకు ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో. అలాగే మా హక్కుల సాధనకై పోరాడుతున్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం

# రాష్ట్రస్థాయిలో రెండు పథకాలు సాధించిన ఆణిముత్యం

## మంచిర్యాల జిల్లా క్రీడాకారుడు ధరావత్ ధనుష్



**మంచిర్యాల,నేటి ధాత్రి:** సీఎం కప్పు రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో మంచిర్యాల జిల్లాకు చెందిన ధరావత్ ధనుష్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండు పథకాలను సాధించి మంచిర్యాల జిల్లాకు గర్వకారణంగా నిలిచాడు.మంచిర్యాల జిల్లా స్థాయి పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన ధనుష్ రాష్ట్రస్థాయిలో హైదరాబాదులోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్పు 2025 రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు.సింగరేణి ఎస్టిపిపి డీజీఎం,(ఈడఎం) కుమారుడు ధరావత్ ధనుష్ అండర్ 15 సింగిల్స్ విభాగంలో



కాంస్య పథకం సాధించాడు.అలాగే అండర్ 17 మిక్స్ డబుల్స్ విభాగంలో గుండా అనన్యతో జతకట్టి రజత పథకం అందుకున్నాడు.హైదరాబాదులోని గరుడ అకాడమీ లో కోచ్ నరేందర్ రాజ్ మార్గదర్శకంలో ధరావత్ ధనుష్ శిక్షణ పొందుతున్నాడు.తన దగ్గర శిక్షణ పొందుతూ రాష్ట్రస్థాయిలో రెండు పథకాలు సాధించడం చాలా గర్వకారణంగా ఉందని భవిష్యత్తులో జాతీయస్థాయిలో కూడా రాణించి మంచి ప్రతిభ కనబరచాలని కోచ్ నరేందర్ రాజ్ వ్యక్తం చేశారు.అదేవిధంగా ధనుష్ రాష్ట్రస్థాయిలో రెండు పథకాలు సాధించి తన కుటుంబానికి మంచిర్యాల జిల్లాకు ప్రత్యేక గౌరవం తీసుకురావడంతో సింగరేణి కంపెనీ,ఎస్టిపిపి,సింగరేణి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.అలాగే జిల్లా ప్రజా ప్రతినిధులు,క్రీడ అభిమానులు,స్నేహితులు ధనుష్ ను అభినందిస్తూ భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని మరిన్ని పతకాలు సాధించి,ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు.

# లక్షలాది కుటుంబాలు రోడ్డుపాలు అవుతున్న తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు అమ్మకాలు లేక



**జహీరాబాద్,నేటిధాత్రి:**తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలు జీవనాన్ని కోల్పోయి ఏం చేయాలో అర్థం కాక దాదాపు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూములు కొనే నాథుడు లేక కనీసం పెండ్లికి భూమి అమ్మి కట్న కానుకలు సమర్పిస్తాం అనుకుంటే కూడా భూమి కొనేనాథుడు లేడు రైతులకు ఏదన్న రోగం వస్తే భూమి అమ్ముకొని ఆరోగ్యం నయం చేసుకుందాం అనుకుంటే కూడా భూములు కొనేనాథుడు లేక తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం వచ్చాక లక్షలాది కుటుంబాలు రోడ్డు పాలు కావడమే కాకుండా రియల్ ఎస్టేట్ మొత్తాన్ని జీరో చేసిన ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కెసిఆర్ ప్రభుత్వం లో లక్షలాది కుటుంబాలు రెండు పూటల అన్నం తినడమే కాకుండా ఇతర కుటుంబాలకు కూడా సాయం చేసే పరిస్థితుల్లో ఉండేవారు కానీ ప్రభుత్వం వచ్చాక అప్పు అడుగుతే కూడా ఇవ్వలేని పరిస్థితిలో తెలంగాణ ప్రజలు ఉన్నారు కెసిఆర్ చెప్పినట్టు మోసపోతే గోసపోతారు అని బాపు కేసీఆర్ చెప్తే కూడా తెలంగాణ ప్రజలు వినలేదు ఇప్పుడు అర్థమవుతుంది మనం ఎంత పెద్ద తప్పు చేసాము అని మళ్లీ కెసిఆర్ ఏ రావాలి మన రియల్ ఎస్టేట్ నడవాలంటే పార్టీలకు సంబంధం లేకుండా కెసిఆర్ ప్రభుత్వాన్నే ఎన్నుకోవాలి రియల్ ఎస్టేట్ చేసే రియల్ ట్రైలర్లకు కనీసం పిల్లలు చదువుకుంటున్న ఫీజులు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉన్నారు రియల్ ఎస్టేట్ మీద ఆధారపడి బతికే వారి కుటుంబాలు రోడ్డు పలు అవుతున్నారు ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రియల్ ఎస్టేట్ రిటైలర్లు కు ఉపాధి కలగాలంటే మళ్లీ రియల్ ఎస్టేట్ వ్యాపారం కొనసాగాలి ఈ ప్రభుత్వం ఆర్థికంగా దెబ్బతీయడం అనే కాకుండా ఎందుకు రియల్ ఎస్టేట్ మీద దృష్టి సాధించడం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రజలు తెలంగాణ రైతులు మరియు డాక్యుమెంట్ రైటర్లు షెటర్ రెండు కట్టలేని పరిస్థితి ఉన్నారు సబ్ రిజిస్టర్ ఆఫీస్ మరియు రెవిన్యూ ఆఫీసులు యధావిధిగా కొనసాగాలంటే రియల్ ఎస్టేట్ రంగం దూసుకుపోవాలి,

# చిన్న సినిమా బృందం కేతకి సంగమేశ్వర స్వామిని దర్శించుకుంది



**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఝురాసంగం మండలం, శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం చిన్న సినిమా బృందం స్వామివారిని దర్శించుకుంది. దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఈ పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్ మహమ్మద్ జాంగిర్, డైరెక్టర్ ఎస్కే శివలింగ్, కెమెరామెన్ డి.ఓ.పి శివ గౌడ్ ఎల్లంకి, ప్రదీప్, రవి తదితరులు పాల్గొన్నారు. సినిమా బృందాన్ని ఆలయ నిర్వాహకులు సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వినోద్ బాలరాజ్, మాజీ సర్పంచ్ జగదీశ్వర్ మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజల తప్పా నాయకుల తప్పా

**నాయకుల మీద ప్రజలకు పెరుగుతున్న అసంతృప్తి**

**టికెట్ వచ్చే వరకు ఒక పార్టీ...గెలిచాక ఇంకొక పార్టీ...**



**పరకాల,నేటిధాత్రి:**రాజకీయాల్లో విలువలు ఎక్కడికి పోతున్నాయనే ప్రశ్నలు రోజురోజుకీ బలంగా వినిపిస్తున్నాయి.ఎన్నికల ముందు ఒక పార్టీ జెండా ఎగరేస్తూ,ఆ పార్టీ సిద్ధాంతాలపై ప్రసంగాలు చేసే నాయకులు,టికెట్ రాకపోతే వెంటనే మరో పార్టీలో చేరడం సాధారణమైపోయింది.ప్రజల ముందర సేవాభావం అంటూ చెప్పుకునే నాయకులు,పదవి కోసం మాత్రం సిద్ధాంతాలను పక్కన పెట్టడం విమర్శలకు తావిస్తోంది.ఎన్నికల సమయంలో "మా పార్టీ మా ప్రాణం"అంటూ హామీలు ఇస్తూ,ఫలితాలు వచ్చిన వెంటనే గెలిచిన పార్టీలోకి చేరడం కొత్త సంస్కృతిగా మారుతోంది.ఇది ప్రజాస్వామ్యానికి మేలా?లేదా వ్యక్తిగత ప్రయోజనాల కోసమేనా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఓటు వేసే సమయంలో ప్రజలు పార్టీ సిద్ధాంతాలను,అభ్యర్థి నిబద్ధతను విశ్వసించి తమ తీర్పు ఇస్తారు.కానీ ఆ విశ్వాసం నిలబెట్టుకోవాల్సిన నాయకులేపార్టీ మార్పులతో ప్రజలను అయోమయంలోకి నెట్టుతున్నారు.టికెట్ రాకపోతే అసంతృప్తి,టికెట్ రాగానే ఆనందోత్సాహాలు,గెలిచాక మరో పార్టీ వైపు చూపు ఇది రాజకీయాల్లో సర్వసాధారణంగా మారిందనే భావన ప్రజల్లో కలుగుతోంది.సాధారణ కార్యకర్తలు సంవత్సరాల పాటు కష్టపడితే,అంతిమంగా అవకాశాలు మాత్రం ఆఖరి నిమిషంలో చేరిన వారికే దక్కుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి.పార్టీల్లో కష్టపడిన వారిని పక్కనబెట్టి,వేరే పార్టీ నుంచి వచ్చిన వారిని ప్రాధాన్యం ఇవ్వడం అసంతృప్తికి దారి తీస్తోంది.ప్రజలు మాత్రం అభివృద్ధి,పారదర్శకత,స్థిరత్వం కోరుకుంటున్నారు.కానీ నాయకులపార్టీ మార్పులుఆ ఆశలను దెబ్బతీస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఎన్నికల సమయంలో ఒక మాట,ఎన్నికల తర్వాత మరో మాట ఇది రాజకీయ నైతికతకు విరుద్ధమా అనే చర్చలు జరుగుతున్నాయి.ప్రజల ఓటు విలువను కాపాడాల్సిన బాధ్యతఎన్నికైన ప్రతినిధులపై ఉంది.అయితే పదవుల కోసం పార్టీ మార్పులుఆ బాధ్యతను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి.ప్రజలు ఇప్పుడు మరింత జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.ఎవరు నిజంగా సేవాభావంతో ఉన్నారు?ఎవరు కేవలం అవకాశవాదులే? అన్నది గమనిజంచే పనిలో ఉంటున్నారు.రాజకీయాల్లో స్థిరత్వం,సిద్ధాంతాలకు కట్టుబాటు,ప్రజా విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ఇవే ప్రజాస్వామ్యానికి బలమైన పునాదులని చెప్పవచ్చు.ప్రజలు మారాలని కొందరు అంటున్నారు.నాయకులు మారాలని మరికొందరు అంటున్నారు.అయితే నిజమైన మార్పునాయకుల నిబద్ధతలో కనిపించాల్సిన అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు.పార్టీ మార్పులు కాదు,ప్రజా సేవే ముఖ్యమని నిరూపించగలిగినప్పుడు మాత్రమేనాయకులపై విశ్వాసం మరింత బలపడుతుంది.అంతవరకు ఈ ప్రశ్న మాత్రం వినిపిస్తూనే ఉంటుంది.

# అధికారుల నిర్లక్ష్యం వల్ల మిషన్ భగీరథ నీళ్లు కు ప్రజలు ఇబ్బందులు




**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ లో మిషన్ భగీరథ అధికారుల సమన్వయ లోపం కారణంగా మిషన్ భగీరథ నీళ్లు జహీరాబాద్ నియోజకవర్గం ప్రజల కు సకాలంలో అందకపోవడంతో ప్రజలు విచారణ వ్యక్తం చేస్తున్నారు. దయచేసి అధికారులు స్పందించాలని డి ఈ మరియు ఏ ఈ అధికారుల నిర్లక్ష్యం వల్ల మిషన్ భగీరథ నీళ్లు ఎప్పుడొస్తున్నాయో ఎప్పుడు పోతున్నాయో తెలవక జహీరాబాద్ పట్టణం ప్రజలతోపాటు నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దయచేసి డి ఈ, మరియు ఏ ఈ మరియు కిందిస్థాయి సిబ్బంది కోఆర్డినేషన్ చేసుకొని ప్రజలకు నీళ్లు అందించాలని నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు. అధికారులు ముఖ్యంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎందుకంటే వారి ఫోన్లు సైతం ఎత్తకపోవడంతో ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక పోతుంది.

# వివేకానంద కాలనీలో కాల్వలు పూడ్చుకపోయి తీవ్ర ఇబ్బందులు

**క్లీనింగ్ పట్ల మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం**

**10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్.**



**నర్సంపేట,నేటిధాత్రి:**నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డు వివేకానంద కాలనీలో కాల్వలు పూడ్చుకపోయి, మురికి నీరు ఒకే దగ్గర ఉండటం వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు.కాలనీలో మురికి నీరు ఉండటం వలన దుర్గంధం వెదజల్లుతుండడంతో ప్రజలు తీవ్రమైన పడుతుంటే వాటిని శుద్ధి చేసేందుకు గాని 4 రోజుల నుండి మున్సిపాలిటీ జేసిబి అడుగుతుంటే, ఆయిల్ మార్పించాలని దాటవేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిఅంటున్నారని మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మున్సిపాలిటీలో ప్రజా సమస్యల కంటే ముఖ్యమైన పని ఏం ఉంటుందని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రజలకు అవసరైన పనులను నిర్లక్ష్యంగా వ్యవహరించకూడా పనులు చేయాలని శ్రీధర్ డిమాండ్ చేశారు.

# అట్టహాసంగా భాద్యతలు చేపట్టిన ఎల్లంపేట్ పుర పాలకవర్గం

**చైర్ పర్సన్ గా లావుడియ శ్రీదేవి రమేష్, వైస్ చైర్ పర్సన్ గా రజిత దేవేందర్ రెడ్డిలతో కౌన్సిలర్ లకు భాద్యతలు**



**మేడ్చల్,నేటిధాత్రి:**ఎల్లంపేట్ పుర పాలకవర్గం అట్టహాసంగా భాద్యతలు చేపట్టింది. ఎల్లంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పాలకవర్గ పదవీ బాధ్యతలో చైర్ పర్సన్ గా లావుడియ శ్రీదేవి రమేష్, వైస్ చైర్ పర్సన్ గా రజిత దేవేందర్ రెడ్డిలతో పాటు కౌన్సిలర్లు కౌన్సిలర్లు సద్ది సురేష్ రెడ్డి, భూక్య శారద నాయక్, గుమ్మడిదల మహేశ్వరి, బందెల కుమార్, మాలోత్ రజిత, నీరుగంటి శ్రీలత రమేష్ యాదవ్, గోశిక అఖిల, దుద్దు కల్పన మాణిక్యం, దాది నరసింహ, ఓం ప్రకాష్ గౌడ్, కత్తి వరలక్ష్మి సురేందర్,



చిన్నోళ్ల భాస్కర్, సద్ది నిషితా రెడ్డి, వచపల్లి అర్చన పదవీ బాధ్యతలు చేపట్టగా ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ స్వామినాయక్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి అధికారులు సన్మానించి పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్రీదేవి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం అభివృద్ధి కోసమై పార్టీలకతీతంగా కలిసికట్టుగా పాలకవర్గంతో కలసి పనిచేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చామకూర మహేందర్ రెడ్డి, గ్రంథాలయ మాజీ చైర్మన్ భాస్కర్ యాదవ్, చీర్ల దయానంద్, రాజ మల్లారెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, అప్పమ్మ గారి జగన్ రెడ్డి, ఆకిటి నవీన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు

# మల్యాల గ్రామపంచాయతీకి వైకుంఠ రథాన్ని అందజేసిన మల్యాల గ్రామ అభివృద్ధి కమిటీ దుబాయ్ గ్రూపు సభ్యులు



**చందుర్తి, నేటిధాత్రి:** విదేశాల్లో ఉండి కూడా గ్రామాభివృద్ధికి సహాయం చేయవచ్చని చందుర్తి మండలం మల్యాల గ్రామ వాస్తవ్యులు పొట్ట కూటి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారు వాట్సప్ గ్రూపు సభ్యులుగా ఏర్పడి దాదాపు 3 లక్షల రూపాయలు చందాలుగా పోగుచేసి వైకుంఠ రథాన్ని తయారు చేయించారు .ఇట్టి రథాన్ని గ్రామ పంచాయతీ వారికి అప్పగించడం జరిగింది. అంతేకాకుండా ఇప్పటివరకు 15 లక్షల రూపాయలను చందాలుగా తయారుచేసి గ్రామంలో వివిధ కార్యక్రమాలకు పంపించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేములవాడ ఎఎస్పీ రిత్విక్ సాయి మాట్లాడుతూ.... పొట్టకూటి కోసం విదేశానికి వెళ్లి కొన్ని సందర్భాల్లో బిజి లైఫ్ లో ఉండి గ్రామాన్ని పట్టించుకునే పరిస్థితి లేకున్నా వారి కష్టార్జితం నుండి గ్రామాభివృద్ధికి సహాయం చేయాలన్న



స్ఫూర్తితో వాట్సాప్ గ్రూప్ గా ఏర్పడి చందాలతో వైకుంఠ రథాన్ని తయారు చేయించి గ్రామానికి అందించిన గ్రామాభివృద్ధి కమిటీ- దుబాయ్ గ్రూపు సభ్యులను అభినందిస్తూ పుట్టినప్పుడు చాలా వేడుకలు ఏ విధంగా అయితే చేసుకుంటామో చనిపోయిన వారిని కూడా సకల మర్యాదలు చేయాలని సుప్రీంకోర్టు హక్కు కల్పించారని అన్నారు . గ్రామానికి అందించిన వైకుంఠ రథాన్ని గ్రామపంచాయతీ వారు కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇట్టి కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై జిల్లెల్ల రమేష్, గ్రామ సర్పంచ్ మందాల శారద, ఉపసర్పంచి అనపర్తి నరేష్ కుమార్ , హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర , గ్రామ వార్డు సభ్యులు పత్తిపాక లావణ్య, అర్షం అనూష ,ఈసరి శిల్ప, లింగాల శ్రీనివాస్,పాటి సుధాకర్, తూమ్ గణేష్, గుంటపల్లి నారాయణ, పిట్ల మనోహర్, లక్కే సుదర్శన్,దుబాయ్ గ్రూప్ సభ్యులు పులి భాస్కర్, కొట్టే ప్రసాద్, అర్సం లోహిత్, ద్యావనపెల్లి లక్ష్మీనారాయణ, కోన నరేష్, కొడగంటి గంగాధర్, కొడగంటి దేవయ్య, ఎంజాల నరేష్, లింగంపల్లి మదు సూధన్, తోగరి గంగాధర్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్, గ్రామస్తులు యువకులు మహిళలు ప్రజలు పాల్గొన్నారు. అలాగే మల్యాల గ్రామానికి సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లు ఏఎన్ఎం పద్మ, ఎస్తార, కవిత, మంజుల, భాగ్యలను దుబాయ్ గ్రూపు వారు శాలువాతో సత్కరించి సన్మానించారు. వారితో పాటుగా గ్రామంలోని పలువురు పెద్దలను శాలువాలు కప్పి సన్మానించారు.

# రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ లో గణపురం క్రీడాకారులు




**గణపురం,నేటిధాత్రి:**గణపురం మండలం సీఎం కప్ సెకండ్ ఎడిషన్ 2026 రాష్ట్రస్థాయి బాల్ బ్యాట్మెంటన్ క్రీడల లలో పాల్గొన్న గణపురం మండల కేంద్రానికి చెందిన క్రీడాకారులు. సీఎం కప్ 2026 లోభాగంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన బాల్ బ్యాట్మెంటన్ క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి రాష్ట్రస్థాయి ఖమ్మం లో నిర్వహించిన బాల్ బ్యాట్మెంటన్ రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొన్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురంమండల కేంద్రానికి చెందిన క్రీడాకారులు కల్లూరి రాజ్ కుమార్, కల్లూరి సాగర్, పసునూటి అభిరామ్ ,కోచ్ మామిడిశెట్టి రవి పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో నర్సంపేట గర్ల్స్ హై స్కూల్

**ఏఐఎఫ్డిఎస్ ఆధ్వర్యంలో గర్ల్స్ హైస్కూల్ సందర్శన**




**నర్సంపేట,నేటిధాత్రి:**నర్సంపేట పట్టణంలోని గర్ల్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమస్యల సుడిగుండంలో విలయతాండవం చేస్తుందని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలో గల గర్ల్స్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఏఐఎఫ్డిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జన్ను రమేష్, చుక్క ప్రశాంత్ లు సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆరవ తరగతి విద్యార్థులకు కనీసం క్లాసు రూమ్ లేకపోవడం వలన ఇప్పటికే వారు చెట్ల కింద కూర్చొని చదువుకుంటున్నారని అన్నారు. క్లాస్ రూములు, టాయిలెట్స్ లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఉన్నవరకు టాయిలెట్స్ శుభ్రం లేకపోవడం వాటికి డోర్లు కూడా లేని పరిస్థితి నెలకొన్నది తెలిపారు. నీళ్లు వృధాగా పోవడం వలన ఆటస్థలం మొత్తం బురదమయంగా ఉన్నది పేర్కొన్నారు. విద్యార్థులకు సరిపడా ఫ్యాన్లు లేవని, ఏడో తరగతి విద్యార్థులకు డిజిటల్ ప్రొజెక్టర్ ఉన్నా కూడా అది ఉపయోగంలో లేదని ఇప్పటికైన సమస్యలు పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరుణ్ తేజ్, తరుణ్,చరణ్, జాన్, వర్షిత్, పల్లవి,సుగుణ,మానస, అఖిల తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాలకల్ అభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు



**జహీరాబాద్,నేటిధాత్రి:**న్యాల్కల్ మండల అభివృద్ధికి ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ రూ.50 లక్షలు మంజూరు చేశారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో న్యాల్కల్ ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి అదనంగా రూ.15 లక్షలు మంజూరయ్యాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్ రెడ్డి సోమవారం తెలిపారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ నిధులతో మండలంలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువలు, వీధి దీపాలు, బోరు బావులు వంటి అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో పనులు త్వరలో ప్రారంభమవుతాయి. మొత్తం రూ.65 లక్షలు మంజూరు కావడంపై కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు హర్షం వ్యక్తం చేశారు.

# నూతన వస్త్రాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డిసిఎంఎస్ చైర్మన్



**జహీరాబాద్,నేటిధాత్రి:**బీదర్ జీరా కన్వెన్షన్ హాల్ లో జరిగిన డాక్టర్ రవీంద్ర పాటిల్ ( స్నేహి హాస్పిటల్) గారి కూతురి నూతన వస్త్రాధన కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని దీవించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ , మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, ఝురసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,మాజి ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్,నాయకులు శంకర్ పటేల్ ,రేవన్నప్ప తదితరులు.పాల్గొన్నారు,

# పైడిగుమ్మల్ లో మహిళా సంఘం భవన నిర్మాణ పనులు ప్రారంభం



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గం, కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. వార్డు సభ్యులు బందెల రెబుక ప్రశాంత్ ఆధ్వర్యంలో పనులు మొదలుపెట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు అండగా నిలుస్తున్నారని వారు తెలిపారు. భవన నిర్మాణంలో నాణ్యత లోపించకుండా చూస్తామని, త్వరగా పూర్తి చేసి మహిళా సంఘానికి అందజేస్తామని హామీ ఇచ్చారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని "పాఠక దేవుళ్ళ కోసం" "శక్తి బ్రాడ్ కాస్టింగ్స్" ద్వారా మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

## "నేటిధాత్రి" పత్రికను ఆదరించిన విధంగానే "నేటిధాత్రి 9" "యూట్యూబ్ ఛానల్" కూడా ఆదరిస్తారని కోరుకుంటూ....




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444





మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999


## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

"నేటిధాత్రి" 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# డయాబెటిస్ ఉన్నవారికి అద్భుతంగా పనిచేసే మూలికలు..



మారిన జీవనవిధానం, ఆహారపు అలవాట్ల కారణంగా తలెత్తే దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల్లో డయాబెటిస్ కూడా ఒకటి. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ ఈ సమస్య బారిన పడుతున్నారు. డయాబెటిస్ బారిన పడితే జీవితాంతం మందులు మింగాల్సిందే. అంతేకాకుండా రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉండడం వల్ల శరీరంలో ఇతర అవయవాల ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. కనుక డయాబెటిస్ ను ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని రకాల మూలికలను వాడడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడడంతో పాటు తీపి తినాలన్న కోరిక కూడా తగ్గుతుందని వారు చెబుతున్నారు. అంతేకాకుండా ఈ మూలికలను తీసుకోవడం వల్ల అడాప్టోజెన్ ఒత్తిడి తగ్గడంతో పాటు జీవక్రియ కూడా మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా అదుపులో ఉంచే మూలికలు ఏమిటో.. ఇప్పుడు తెలుసుకుందాం. బ్లడ్ షుగర్ మానిటర్స్

### మెంతులు, దాల్చిన చెక్క..

రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో మెంతులు మనకు ఎంతో సహాయపడతాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. మెంతులను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీతో పాటు ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు, శరీర జీవక్రియ కూడా మెరుగుపడుతుంది. క్రమం తప్పకుండా మెంతి నీటిని తీసుకోవడం, మెంతులను నానబెట్టి తీసుకోవడం, వంటల్లో మెంతులను వాడడం వల్ల టైప్ 2 డయాబెటిస్ అదుపులో ఉంటుంది. రోజూ అర టీ స్పూన్ దాల్చిన చెక్క పొడిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సామర్థ్యం పెరుగుతుంది. భోజనం తరువాత వచ్చే గ్లూకోజ్ స్పైక్స్ తగ్గుతాయి. ఓట్ మీల్, స్మూతీ, మసాలా టీ వంటి వాటితో దాల్చినచెక్క పొడిని కలిపి తీసుకోవడం వల్ల రుచిగా ఉండడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అయితే దాల్చిన చెక్క ప్రతికూల ప్రభావాలను కూడా చూపిస్తుంది కనుక దీనిని తక్కువ మోతాదులో తీసుకోవడం చాలా అవసరం.

### పొడపత్రి, కాకరకాయ..

అలాగే మధునాశిని అని పిలువబడే మూలికను తీసుకోవడం వల్ల తీపి తినాలనే కోరిక తగ్గుతుంది. దీనిని పొడపత్రి అని కూడా పిలుస్తారు. ఈ మొక్క ఆకులను నమలడం లేదా టీ లో వేసి తీసుకోవడం వల్ల చక్కెర శోషణ తగ్గుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో కాకరకాయ కూడా మనకు సహాయపడుతుంది. పరగడుపున కాకరకాయ జ్యూస్ తాగడం వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది. తులసి ఆకులను నేరుగా నమలడం లేదా కషాయం చేసి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. తులసి ఆకులను తీసుకోవడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కాలేయ పనితీరు మెరుగుపడుతుంది. కార్టిసాల్ స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అలోవెరా జ్యూస్ ను తాగడం వల్ల ఫాస్టింగ్ గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి. పేగుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జ్యూస్ మాత్రమే కాకుండా అలోవెరా సప్లిమెంట్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది.

### జాగ్రత్తలు తప్పనిసరి..

మనుపసుపు అనే మూలిక కూడా రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే శక్తివంతమైన బయోయాక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటుంది. దీనిని దారుహరిద్ర అని కూడా పిలుస్తారు. దీనిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. వేపను తీసుకోవడం వల్ల కూడా రక్తంలో చక్కెర స్థాయిలు సహజంగా తగ్గుతాయి. వేపను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ గ్రాహక శక్తి పెరుగుతుంది. ఈ విధమైన మూలికలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ మూలికలను తీసుకునే విషయంలో జాగ్రత్త అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు. ఈ మూలికలను తీసుకోవడం నెమ్మదిగా ప్రారంభించాలి. మొదటగా ఒక్క మూలికను మాత్రమే తీసుకోవాలి. మన సౌలభ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాజాగా, పొడిగా లేదా టీ రూపంలో తీసుకోవాలి. వేప, కాకర వంటి వాటిని పరగడుపున తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. డయాబెటిస్ కు ముందు నుండే మందులు వాడే వారు ఈ మూలికలను తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. సమతుల్య ఆహారాన్ని తీసుకుంటూ, రోజూ వ్యాయామం చేస్తూ ఈ మూలికలను తీసుకోవడం వల్ల మరిన్ని మంచి ఫలితాలను చూడవచ్చు.

# వెల్లుల్లి రెబ్బలను ఇలా తయారు చేసి తాగండి



వెల్లుల్లిపాయలను మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. వీటి వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లి వంటకాలకు రుచిని అందించడమే కాదు, మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తుంది. అందుకనే రోజూ ఉదయం 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినాలని చెబుతుంటారు. అయితే వెల్లుల్లి ఘాటుగా ఉంటుంది కనుక దాన్ని తినడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. కానీ వెల్లుల్లి రెబ్బలను నీటిలో వేసి మరిగించి డికాషన్‌లా తయారు చేసి తాగవచ్చు. ఇందులోనే అవసరం అనుకుంటే రుచి కోసం కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఈ వెల్లుల్లి రెబ్బల టీని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. దీన్ని తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. మనకు కలిగే పలు వ్యాధులను నయం చేయడంలో వెల్లుల్లి ఎంతగానో పనిచేస్తుంది.

# సపోటా పండ్లలో అనేక పోషకాలు



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్‌లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

# కలిపి తీసుకుంటే కష్టమే!



మాంసాహారం, పాలు ఒకేసారి తీసుకోవద్దని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఆయుర్వేదం ప్రకారం మాంసాహారం–పాలను 'విరుద్ధ ఆహారం'గా పిలుస్తారట. అందుకే, ఈ రెండిటినీ కలిపి తీసుకుంటే లేనిపోని ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉన్నదని హెచ్చరిస్తున్నారు. ఇందుకు కారణాలు చెబుతూ.. మాంసం వేడిచేసే గుణాన్ని కలిగి ఉంటుంది. పాలు చలువ చేస్తాయి. కాబట్టి, ఈ రెండూ కలిపి తీసుకున్నప్పుడు జీర్ణ ప్రక్రియలో అసమతుల్యత ఏర్పడుతుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా.. పాలు, మాంసంలో ప్రొటీన్స్, పోషకాలు రెండూ అధిక మొత్తంలో ఉంటాయి. కాబట్టి, ఈ రెండిటినీ కలిపి తీసుకోవడం వల్ల.. జీర్ణక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతుందట. కడుపు ఉబ్బరం, అజీర్ణం, కడుపు నొప్పి, వికారం లాంటి సమస్యలు ఎదురవుతాయని అంటున్నారు. కొందరిలో గుండెల్లో మంట కూడా వస్తుందట. కాబట్టి, మాంసాహారం తిన్న తర్వాత కనీసం 2 నుంచి 3 గంటల విరామం ఇచ్చిన తర్వాతే పాలు తాగడం మంచిదని సలహా ఇస్తున్నారు. ఇక చేపలు తిన్న తర్వాత పాలు తాగితే.. తీవ్రమైన అలర్జీలు వచ్చే అవకాశం ఉందని అంటున్నారు.

# ఓట్స్ ను రోజూ తింటే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే.. మిస్ చేసుకోకుండా తినండి..!

మన ఆరోగ్యానికి మేలు చేసే తృణ ధాన్యాలల్లో ఓట్స్ కూడా ఒకటి. వీటిలో బీటా గ్లూకాన్ అని పిలువబడే కరిగే ఫైబర్ తో పాటు అవెనాంత్రామైడ్స్ అని పిలువబడే యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగా ఉంటాయి. ఓట్స్ ను తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, షుగర్ ను అదుపులో ఉంచడంలో, బరువును తగ్గించడంలో, జీర్ణశక్తిని మెరుగుపరచడంలో ఇలా అనేక రకాలుగా ఓట్స్ మనకు సహాయపడతాయి. వీటిని తరచూ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఓట్స్ ను ఆహారంగా తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### కొలెస్ట్రాల్ తగ్గేందుకు..

ఓట్స్ ను తీసుకోవడం వల్ల వీటిలో ఉండే ఫైబర్ పేగుల్లో ఉండే కొలెస్ట్రాల్ ను బంధిస్తుంది. తద్వారా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. వీటిని తరచూ తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ దాదాపు 5 నుండి 10 శాతం వరకు తగ్గుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఓట్స్ ను తీసుకోవడం వల్ల కార్బొహైడ్రేట్స్ రక్తంలోకి నెమ్మదిగా ప్రవేశిస్తాయి. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు వెంటనే పెరగకుండా ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ తో బాధపడే వారు ఓట్స్ ను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిల్లో హెచ్చు తగ్గులు రాకుండా ఉంటాయి. అలాగే ఓట్స్ ను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల దీనిలో ఉండే ఫైబర్ ధమనుల ఆరోగ్యానికి మద్దతును ఇస్తుంది. దీంతో సిస్టోలిక్ బిపి అదుపులో ఉంటుంది. ఓట్స్ ను 8 వారాల పాటు తీసుకోవడం వల్ల




సిస్టోలిక్ బీపీ 2 నుండి 3 ఎమ్ఎమ్ హెచ్‌జి వరకు తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

### బరువు తగ్గాలంటే..

అధిక రక్తపోటుతో బాధపడే వారు ఓట్స్ ను రోజూ తీసుకోవడం వల్ల మంచి ఫలితాలను చూడవచ్చు. ఓట్స్ లో ఫైబర్ అధికంగా ఉంటుంది కనుక వీటిని తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆకలి త్వరగా వేయకుండా ఉంటుంది. దీంతో మనం క్యాలరీలను తక్కువగా తీసుకుంటాం. తద్వారా శరీర బరువు అదుపులో ఉంటుంది. ఓట్స్ ను తీసుకోవడం వల్ల పేగులో మంచి బ్యాక్టీరియా శాతం పెరుగుతుంది. మలబద్దకం సమస్య తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఓట్స్ లో మెగ్నిషియం, ఐరన్, ఫాస్పరస్, జింక్ వంటి పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. శరీరానికి కావల్సిన శక్తి లభిస్తుంది. ఇలా అనేక రకాలుగా ఓట్స్ మన ఆరోగ్యానికి మేలు చేస్తాయని వీటిని తీసుకోవడం వల్ల మనం అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశాలు తక్కువగా ఉంటాయని వైద్యులు తెలియజేస్తున్నారు. విటమిన్ సప్లిమెంట్లు

# మన వంటల్లో చింతకాయలను ఉపయోగిస్తే ఎక్కువ మేలు

చింత పండను మనం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. పప్పు, చారు, సాంబార్ వంటి వంటలతోపాటు పులిహోర, స్వీట్లు, పులుసు వంటి వంటల్లోనూ చింత పండును వేస్తుంటారు. ఇది చాలా పుల్లగా ఉంటుంది కనుక వంటల్లో వేసి పులుపు కోసం ఉపయోగిస్తుంటారు. చింత పండును వేస్తే వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే మీకు తెలుసా..? చింత పండు కన్నా చింత కాయల్లోనే అధిక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు చింతకాయల్లో ఉంటాయి. చింతపండు కన్నా చింతకాయలను ఉపయోగిస్తేనే ఎక్కువ మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. చింత కాయలను నేరుగా తినలేరు. కానీ వీటిని వంటల్లో ఉపయోగించవచ్చు. వీటితో పచ్చడి, సూప్. కూరలు, పులిహోర వంటివి చేసి తినవచ్చు. దీంతో పలు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**అధికంగా విటమిన్ సి..**

చింతపండులో కన్నా చింతకాయల్లోనే విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. అందువల్ల చింత పండు కాస్త తియ్యగా ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ కాయ మాత్రం చాలా పుల్లగా ఉంటుంది. అందుకు అందులో ఉండే విటమిన్ సి నే కారణం అని చెప్పవచ్చు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు చింతకాయలు ఎంతగానో మేలు చేస్తాయి. అందుకనే గర్భంతో ఉన్న మహిళలను చింతకాయలు తినాలని చెబుతుంటారు. వారికి కూడా
ఆ సమయంలో పుల్లగా ఏమైనా తినాలని అనిపిస్తుంది. అందువల్ల
ఆ సమయంలో చింతకాయలను తింటే మేలు జరుగుతుంది.

**మలబద్ధకానికి చెక్..**

చింతకాయలను తింటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. చింత పండులో ఇది తక్కువగా ఉంటుంది. చింతకాయలను తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో మలబద్ధకం తగ్గిపోతుంది. చింతకాయల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. ఇవి గ్యాస్, పొట్ట ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. చింతకాయలు సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా కూడా పనిచేస్తాయి. ఎంతటి తీవ్ర మలబద్ధకాన్ని అయినా సరే తగ్గిస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. చింతకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా చింత పండు కన్నా ఆకుపచ్చ రంగులో ఉండే కాయల్లోనే అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కాయ పండుగా మారే కొద్దీ అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల శాతం తగ్గుతుంది. చింతకాయల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**వాపులు, నొప్పులకు..**

చింతకాయల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. చింతకాయల్లో ఉండే సమ్మేళనాలు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఈ కాయల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు షుగర్‌ను నియంత్రిస్తాయి. అందువల్ల డయాబెటిస్
ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ కాయల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. చింతకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్‌ను సంరక్షిస్తాయి. ఈ కాయల్లో ప్రొ సయనైడిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి లివర్‌లో ఉండే వ్యర్థాలను బయటకు పంపి లివర్‌ను క్లీన్ చేస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా చింతకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి ఈ కాయలను తింటే గ్యాస్ సమస్య రావచ్చు. అలాంటి వారు చింతకాయలకు దూరంగా ఉండాలి.

# షుగర్, అధిక బరువు సమస్యలతో బాధపడుతున్నారా..?

## అయితే ఫైబర్ అధికంగా ఉండే ఈ ఆహారాలను తీసుకోండి..!

డయాబెటిస్ తో బాధపడే వారు ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. వారు తీసుకునే ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచేలా, శరీరానికి శక్తిని, పోషకాలను అందించేదిగా ఉండాలి. రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండాలంటే ఎక్కువగా ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవాలి. ఫైబర్ ఉండే ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచవచ్చు. ప్రాసెస్ చేసిన ఆహారాల లాగా కాకుండా ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా అడ్డుకుంటుంది. గ్లూకోజ్ శోషణ నెమ్మదించేలా చేస్తుంది. ఇక ఫైబర్ లో కూడా కరిగే ఫైబర్, కరగని ఫైబర్ రెండు రకాలు ఉన్నాయి. డయాబెటిస్ ఉన్న వారు రోజుకు 22 నుండి 35 గ్రాముల ఫైబర్ ను తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఫైబర్ ను తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది, శరీర బరువు కూడా అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారు తీసుకోదగిన ఫైబర్ అధికంగా ఉండే ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### అవకాడో, బెర్రీ పండ్లు..

డయాబెటిస్ తో బాధపడే వారు అవకాడోను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. దాదాపు 100గ్రాముల అవకాడోలో 6.7 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఫైబర్ తో పాటు అవకాడోలో ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులు కూడా ఉంటాయి. ఈ కొవ్వులు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో, గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎంతో సహాయపడతాయి. మధుమేహంతో బాధపడే వారికి అవకాడో ఒక మంచి పండు అని చెప్పవచ్చు. స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ వంటి పండ్లల్లో చక్కెరలు తక్కువగా ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. 100గ్రాముల రాస్ప్‌బెర్రీల్లో 6.5 గ్రాముల ఫైబర్ ఉంటుంది. వీటిని



తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. అదేవిధంగా పియర్స్ ను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిని తొక్కతో తీసుకోవడం వల్ల మనం మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. మధ్యస్థంగా ఉండే ఒక పియర్ పండును తినడం వల్ల దాదాపు 6 గ్రాముల ఫైబర్ లభిస్తుంది. మధుమేహ నిర్వహణకు ఈ పండు ఎంతో సహాయపడుతుందని వైద్యులు చెబుతున్నారు.

### బ్రోకలీ, పచ్చి బఠానీలు..

ఇక డయాబెటిస్ తో బాధపడే వారు బ్రోకలీని కూడా తీసుకోవచ్చు. ఒక కప్పు బ్రోకలీలో 2.2 గ్రాముల ఫైబర్ ఉంటుంది. దీనిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు కూడా అధికంగా ఉంటాయి. క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కనుక బ్రోకలీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి, శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. పచ్చిబఠాణీల్లో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఒక కప్పు పచ్చిబఠాణీలలో దాదాపు 8.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. కనుక భోజనంలో వీటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. అదే విధంగా డయాబెటిస్ ఉన్న వారు ఓట్స్ ను, బార్లీని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. వీటిలో కరిగే ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది గ్లూకోజ్ శోషణను, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక కప్పు ఉడికించిన బార్లీలో 6 గ్రాములు, అరకప్పు ఓట్స్ లో 4 గ్రాముల ఫైబర్ ఉంటుంది. డయాబెటిస్ తో బాధపడే వారు ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చక్కెర స్థాయిలల్లో వచ్చే హెచ్చుతగ్గులు రాకుండా నివారించవచ్చు. ఈ ఆహారాలను తీసుకోవడం వల్ల శరీరానికి కావల్సిన పోషకాలు లభిస్తాయి. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంతో పాటు మొత్తం శరీర ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

# చిలగడదుంపలను ఇలా తింటున్నారా..?

## అయితే షుగర్ లెవల్స్ పెరుగుతాయి జాగ్రత్త..!

మన ఆరోగ్యానికి మేలు చేసే దుంప జాతి ఆహారాల్లో చిలగడదుంపలు కూడా ఒకటి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి సహజంగానే తీపి రుచిని కలిగి ఉంటాయి. వీటిలో విటమిన్ ఎ, విటమిన్ సి, మాంగనీస్ వంటి పోషకాలతో పాటు ఫైబర్ కూడా అధికంగా ఉంటుంది. చిలగడదుంపలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశం కూడా తక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. వీటిని కాల్చుకుని, వేయించి, ఉడికించి అనేక రకాలుగా ఆహారంగా తీసుకుంటూ ఉంటారు. అయితే వీటిని వండే విధానమే రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందని నిపుణులు తెలియజేస్తున్నారు. వాటిని ఎక్కువగా ప్రాసెసింగ్ చేయడంతో పాటు కొన్ని వంట పద్ధతుల కారణంగా చిలగడదుంపల గ్లైసెమిక్ ఇండెక్స్ పెరుగుతుందని అలాంటి సమయంలో వాటిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని నిపుణులు సూచిస్తున్నారు.

### వేయిస్తే చక్కెరతో సమానం..

చిలగడదుంపను వండే విధానం గ్లైసెమిక్ ఇండెక్స్ ను ఏవిధంగా ప్రభావితం చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం. చిలగడదుంపను కాల్చి వంట చేస్తూ ఉంటారు. తొక్క తీసి కాల్చడం వల్ల దీని గ్లైసెమిక్ ఇండెక్స్ 94 వరకు చేరుకుంటుంది. తద్వారా ఇవి అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాల్లో చేరిపోతాయి. కాల్చిన చిలగడదుంపలతో పాటు తెల్లబియ్యం, బంగాళాదుంపలు వంటి వాటిని కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు మరింత పెరుగుతాయి. కాల్చిన చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికీ షుగర్ వ్యాధి గ్రస్తులు వీటిని కాల్చి తీసుకోకపోవడమే మంచిది. అలాగే చిలగడదుంపలను వేయించడం కూడా మంచిది కాదు. వేయించడం వల్ల వాటిలో ఉండే స్టార్చ్ నిర్మాణం మారుతుంది. వేయించడం వల్ల ఇవి చక్కెరతో సమానంగా మారిపోతాయి. అంతేకాకుండా వేయించడం



వల్ల నూనె కారణంగా వచ్చే అధిక క్యాలరీలు కూడా శరీరంలోకి వెళ్తాయి. దీంతో ఆరోగ్యప్రయోజనాలు తగ్గుతాయి. రక్తంలో చక్కెర, బరువు పెరిగే అంశాలను దృష్టిలో ఉంచుకుని వీటిని వేయించి తీసుకోకపోవడమే మంచిది.

### ఉడికించి తినడం మంచిది..

చిలగడదుంపలను ఉడికించి తీసుకోవడం అన్నింటి కంటే మంచి పద్ధతని నిపుణులు చెబుతున్నారు. ఉడికించడం వల్ల చిలగడదుంపలు సాధారణం నుండి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. ఇవి గ్లూకోజ్ స్థాయిలను కూడా ఎక్కువగా ప్రభావితం చేయవు. ఎక్కువ సమయం ఉడికించడం వల్ల వాటి స్టార్చ్ నిర్మాణంలో మార్పులు వస్తాయి. అలాగే ఉడికించడం వల్ల ఇవి నెమ్మదిగా జీర్ణమవుతాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. కనుక షుగర్ వ్యాధి గ్రస్తులతో పాటు ఇతరులు కూడా వీటిని ఉడికించి తీసుకోవడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు.
అలాగే వీటిని బేక్ చేసి కూడా తీసుకోవచ్చు. బేక్ చేయడం వల్ల ఇవి మధ్యస్థ గ్లైసెమిక్ సూచికలోకి వస్తాయి. వీటిని ఫైబర్ అధికంగా ఉండే కూరగాయలు లేదా ప్రోటీన్ తో కలిపి తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా ఉంటాయి. చిలగడదుంపలు ఆరోగ్యానికి మేలు చేసేవే అయినప్పటికి వీటిని వండే విధానంలో వచ్చే తేడాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయని వైద్యులు చెబుతున్నారు. చిలగడదుంపలను కాల్చి, వేయించి తీసుకోవడానికి బదులుగా ఉడికించి, బేక్ చేసి తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి మరింత మేలు కలుగుతుందని వారు సూచిస్తున్నారు.

# వరంగల్‌లో డిబిఆర్పి జిల్లా కమిటీ సమావేశం



## దళిత-బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యం : నాయకులు

వరంగల్, నేటిధాత్రి:
వరంగల్ నగరంలోని చింతల బ్రిడ్జి సమీపంలో దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం (డిబిఆర్పి) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సమావేశం జరిగింది. జిల్లా కన్వీనర్ ఎండి జాకీర్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా సంఘం కన్వీనర్, మైనార్టీ మహిళా ఉద్యమాల నాయకురాలు ఎండి రజియా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఆమె మాట్లాడుతూ నగరంలో త్రాగునీరు, మరుగుదొడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు, నాలాల సమస్యలు ఇంకా పరిష్కారం కాకపోవడం ప్రజల బాధను పెంచుతున్నాయని అన్నారు. ప్రజల్లో అవగాహన పెంచుతూ సంఘాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం తక్షణమే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, ఆరోగ్య పరిరక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కొత్తగా నియమితులైన డివిజన్ కన్వీనర్లుగా తెలంగాణ జంక్షన్ మిల్స్ కాలనీ 18వ డివిజన్: ఉమ్మడి రాజు ఉర్సు కరీమాబాద్ 34వ డివిజన్: కందిబండ ఉదయ్ కుమార్ మామునూరు క్యాంపు పింఛన్పుర 43వ డివిజన్: ఎన్ కరీం 46వ డివిజన్: కమురు నిస్స వారిని కండువాలతో సన్మానించి బాధ్యతలు అప్పగించారు. జిల్లా కన్వీనర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన సామాజిక, రాజ్యాంగ హక్కులు దళితులకు పూర్తిగా దక్కకుండా అడ్డంకులు ఏర్పడుతున్నాయని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేదలు ఐక్యంగా రాజ్యాధికారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే గ్రేటర్ వరంగల్ మరియు గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జాకియా బేగం, శంషాద్, నెమసుల్తాన్, జమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


# దిగుమతులపై సుంకాల విధింపు నిలిపివేత



- సుప్రీం తీర్పుతో దారికొచ్చిన ప్రభుత్వం
- మంగళవారం నుంచి నిలిపివేస్తున్నట్లు వెల్లడి
- అమెరికా కస్టమ్స్ శాఖ ప్రకటన విడుదల

వాషింగ్టన్, నేటిధాత్రి:
దిగుమతులపై సుంకాల విధింపును మంగళవారం నుంచీ నిలిపి వేయనున్నామని అమెరికా కస్టమ్స్ శాఖ తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థిక ఎమర్జెన్సీ పేరిట ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీం కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన నేపథ్యంలో యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్స్ ప్రొటెక్షన్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ చట్టం కింద సుంకాల వసూళ్లను నిలిపివేస్తున్నట్టు తెలిపింది. అమెరికా కాలమానం ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి 12.01 నుంచి ఇది అమల్లోకి వస్తుందని పేర్కొంది. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మూడు రోజులకు కస్టమ్స్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. వెంటనే సుంకాల వసూలును ఎందుకు నిలిపివేయలేదో చెప్పలేదు. ఇప్పటివరకూ వసూలు చేసిన సుంకాల డబ్బును రీఫండ్ చేయడంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై కొత్తగా 10 శాతం కనీస సుంకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దాన్ని 15 శాతానికి పెంచారు. ఐఈఈపీఏ చట్టానికి బదులు వాణిజ్య చట్టం-1974లోని సెక్షన్ 122 కింద సర్‌చార్జ్ పేరిట ఈ సుంకాలకు తెరతీశారు. అయితే, అమెరికా చట్టసభల అనుమతి లేనిదే వీటిని కూడా 150 రోజులకు మించి పొడిగించే అవకాశం లేదు. ఇక జాతీయ భద్రత పేరిట స్టీల్, అల్యూమినియం, సెమీకండక్టర్స్, ఆటో రంగాలపై గతంలో విధించిన సుంకాలనూ ట్రంప్ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన సుంకాలు విధించేందుకు మార్గాలను అన్వేషించాలని వాణిజ్య విభాగానికి ఆయన సూచించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇకపోతే సుంకాల విధింపు చెల్లదంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్ ప్రభుత్వానికి కొత్త చిక్కులు మొదలయ్యాయి. సుంకాల వల్ల ఇప్పటివరకూ అధిక ధరలు చెల్లించిన అమెరికన్ కస్టమర్లు తమకు రీఫండ్స్ కావాలని పట్టుబడుతున్నారు. ఈ జాబితాలో ట్రంప్ రాజకీయ ప్రత్యర్థులతో పాటు కార్పొరేట్ కంపెనీలు కూడా ఉన్నాయి. అయితే, ఈ ప్రక్రియ అంత సులభం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. తాను విధించిన సుంకాల భారం విదేశీ ఎగుమతిదారులపై తప్ప సామాన్య అమెరికన్లు, అమెరికా దిగుమతి దారులపై లేదని ట్రంప్ ఇప్పటివరకూ చెబుతూ వచ్చారు. అయితే, ఆయన రాజకీయ ప్రత్యర్థులు మాత్రం ఈ వాదనతో మొదటి నుంచీ విభేదిస్తున్నారు. అధిక సుంకాల భారాన్ని సామాన్య అమెరికన్లే భరించాల్సి వచ్చిందని మండిపడేవారు. ఇక సుప్రీం తీర్పు తరువాత ఇల్లినాయ్ రాష్ట్ర గవర్నర్ సుంకాల రీఫండ్స్ కోరుతూ ట్రంప్‌నకు బిల్లులు పంపించారు. సుంకాల కారణంగా తమ రాష్ట్రం 9 బిలియన్ డాలర్లు అధికంగా చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. తమ రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,700 డాలర్ల అదనపు భారం పడిందని అన్నారు. ఇక కార్పొరేట్ కంపెనీలు కూడా రీఫండ్స్‌కు సిద్ధమవుతున్నాయి. కాస్ట్‌కో, రెవ్లాన్ వంటి పలు సంస్థలు ఇప్పటికే కేసులు దాఖలు చేశాయి. ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం సుంకాల పేరిట 133 బిలియన్‌ల నుంచి 175 బిలియన్ డాలర్ల మేర వసూలు చేసి ఉంటుందని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి. సుంకాల డబ్బులో ఎంతో కొంత తిరిగిస్తామని ట్రంప్ వర్గం ఇప్పటికే పలుమార్లు తెలిపింది. అయితే, ఇది అంత ఆషామాషీ వ్యవహారం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. సామాన్య ప్రజలకు నేరుగా రీఫండ్స్ అందే అవకాశాలు తక్కువని ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ కూడా పేర్కొన్నారు. రీఫండ్స్‌లో అధికభాగం దిగుమతిదారులు, అమెరికన్ కంపెనీలకే వెళుతుందని చెబుతున్నారు. విదేశీ ఉత్పత్తుల దిగుమతి సమయంలో వీరే కస్టమ్స్ శాఖకు నేరుగా సుంకాల రూపంలో అధిక ధరలను చెల్లించారని వివరిస్తున్నారు. రీఫండ్స్ ప్రక్రియ కూడా సంక్లిష్టంగా ఉంటుందని ఇప్పటికే జస్టిస్ ఏమీ కోనీ బేరెట్, జస్టిస్ బ్రెట్ కేవనా హెచ్చరించారు. ఈ విషయంలో కోర్టు కేసులు కొలిక్కి వచ్చేసరికి రెండు నుంచి నాలుగేళ్ల సమయం పడుతుందని ట్రంప్ కూడా ఇటీవల ఓ సందర్భంలో స్వయంగా అంగీకరించారు. వేల కొద్ది దిగుమతిదారుల రిఫండ్స్ అభ్యర్థనలను పరిశీలించడం కస్టమ్స్ శాఖకూ భారంగా మారుతుందని అంటున్నారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో కూడా ట్రంప్ సర్కారు పలు కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాణిజ్య నిపుణులు చెబుతున్నారు. న్యూయార్క్ ఫెడ్, జేపీ మోర్గన్, కీల్ ఇన్‌స్టిట్యూ?ట్ అంచనా ప్రకారం, కస్టమ్స్ శాఖ వసూలు చేసిన సుంకాల్లో 90 నుంచి 96 శాతం అమెరికన్ల జేబుల్లోంచే వెళ్లాయి. భారత్, చైనా, మెక్సికో లాంటి దేశాలు తమ ఉత్పత్తుల ధరల తగ్గింపు రూపంలో 4-10 శాతం మాత్రమే సుంకాల భారాన్ని భరించాయి.

# తిరుమలలో నాకాబందీ



- విస్తృతంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు
- ఆరు ప్రత్యేక బృందాలతో ఏకకాలంలో సోదాలు

తిరుమల, నేటిధాత్రి:
తిరుమలలో యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. తిరుమల డీఎస్పీ పర్యవేక్షణలో బాలాజీ నగర్ ప్రాంతంలో విస్తృత స్థాయి నాఖాబందీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు టీటీడీ విజిలెన్స్, ఏపీ ఫారెస్ట్, టీటీడీ ఫారెస్ట్, ఫైర్ శాఖ, టీటీడీ రెవెన్యూ, రెవెన్యూ శాఖ, బిడి టీమ్స్, ఎక్సైజ్ శాఖ, హెల్త్ శాఖలకు చెందిన సుమారు 90 మంది సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 6 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో బాలాజీ నగర్ ప్రాంతంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా టీటీడీ కేటాయించిన నివాసాల్లో అనుమతిపొందిన వ్యక్తులే ఉంటున్నారా లేదా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా నివసిస్తున్నారా అనే కోణంలో పరిశీలన చేపట్టబడింది. ప్రతి విభాగం వారు తమ తమ శాఖలకు సంబంధించిన అంశాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ నాఖాబందీ కార్యక్రమంలో మొత్తం 820 ఇళ్లను తనిఖీ చేయగా, సరైన గుర్తింపు కార్డులు లేని 16 మంది అనుమానితులను అదుపులోకి తీసుకు న్నారు. అలాగే గుర్తింపు పత్రాలు లేని 11 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు స్థానికులతో సమావేశమై, తమ ఇళ్లను అపరిచిత వ్యక్తులకు బాడుగకు ఇవ్వవద్దని, సరైన గుర్తింపు లేకుండా ఎవరినీ పనులకు నియమించవద్దని సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవర్తించరాదని స్పష్టం చేశారు. స్థానిక నివాసులు ఈ నాఖాబందీ కార్యక్రమానికి పూర్తి స్థాయిలో సహకారం అందించగా, తిరుమలలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ మరింత కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి మురళీకృష్ణ, ఆదేశాల మేరకు, తిరుమల అదనపు ఎస్పీ సూచనలతో ఈ తనిఖీలు చేపట్టారు.

# మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి !



డెస్క్, నేటిధాత్రి:
మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అడపాదడపా గంజాయిని, ఇతర మత్తు పదార్థాలను పట్టుకుంటున్నా..అదేమంత పెద్ద మొత్తంలో కాదని తెలుస్తోంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విస్తరిస్తోంది. రోజూ ఎక్కడోచోట దాడుల్లో మత్తు పదార్థాలను పట్టుకుంటూనే ఉన్నారు. అయినా రవాణా ఆగడం లేదు. దొరికిన వారిని ఎన్‌కౌంటర్ చేస్తే తప్ప రవాణా ఆగదేమో అన్న ఆందోళన కలుగుతోంది. నిరుద్యోగులు దీనిని ఓ ఉపాధిగా ఎంచుకోవడం వల్లనే రవాణా సులభంగా మారింది. దీనికితోడు దీంతో డబ్బులు కూడా బాగా రావడంతో యువత దీనిని ఉపాధిగా ఎంచుకుని ఈ ఉచ్చులో దిగుతున్నారు. దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టాల్సి ఉంది. యువత పెడమార్గం పట్టకుండా వారికి ఉపాధి చూపాలి. స్కూలుస్థాయిలోనే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. కాలేజీల్లో నిఘా పెంచాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా పరిస్థితికి అడ్డుకట్ట పడడం లేదు. ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడి దుర్మార్గాలకు దిగుతున్నారు. మత్తు మనిషిలోని విచక్షణను హరించి వేస్తోంది. ఎలాంటి దారుణాలకు దారి తీస్తుందో చెప్పటానికి అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇటీవల జరిగిన బాలిక హత్యాచార దుర్మార్గం ఓ హెచ్చరిక కావాలి. ఇదొక్కటే కాదు ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. మత్తులో ఓ మైనార్ బాలికను కొందరు సామూహిక అత్యాచరం చేసారు. అభంశుభం తెలియని పసిపాపను చిదిమేసిన ఘటనలో కులవర్ధన్ అనే దుర్మార్గుడు ఆత్మహత్ చేసుకున్నా సంతోషించడానికి లేదు. నెల్లూరు నగరంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే- పెంచలయ్య అనే ప్రజాకళాకారుడిని గంజాయి మూక పొట్టన పెట్టుకొంది. నిజామాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సౌమ్యను ఈ ఏడాది జనవరిలో మత్తు మాఫియా కారుతో గుద్ది, ప్రాణాలు బలిగొంది. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు హత్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న దారుణ ఉదంతాలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అంటకాగుతూ ఈ ముఠాలు తమ దౌర్జన్యాలను చెలాయిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణనలోకి తీసుకోవాలి. పైపై చర్యలతో ఈ గంజాయి సామ్రాజ్యం నశించిపోదని గ్రహించాలి. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఖచ్చితమైన కార్యాచరణ రూపొందించాలి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో సంబంధం ఉన్న ముఠాలను పార్టీల నుంచి వెలివేయాలి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న గంజాయి సామ్రాజ్యాన్ని సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా ఒంటరిపాటు చేసినప్పుడే ? దాని నియంత్రణ, నిర్మూలన సాధ్యమవుతుంది. ఈ ఘటన యువతలో మార్పు తీసుకుని వస్తుందని అనుకోవడం భ్రమే అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాల విచ్చలవిడి వినియోగం ఆందోళన కలిగించేలా ఉంది. దాని నియంత్రణకు,నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా లాభం లేకుండా పోతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసపెట్టి ఈ తరహా దారుణాలు జరుగు తున్నందుకు కఠిన చర్యలు తీసుకోకపోవటం క్షంతవ్యం కాదు. వరుసగా జరుగుతున్న చాలా నేరాల వెనుక మత్తు, మాదకద్రవ్యాలు విపరీతంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వాలు గుర్తించాలి. నిందితుల ప్రాణాలు తీసేస్తేనో, జైల్లో వేస్తేనే, లేదా వారే తీసుకుంటేనో ఈ సమస్యకు పరిష్కారం దక్కదు. విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకోవాలి. కూకటివేళ్లతో సహా పెకలించాలి. దానికి నిరంతరమైన, నిర్దిష్టమైన కార్యాచరణతో ప్రభుత్వాలు నిచేయాలి. అవసరమైతే ఉభయ తెలుగు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలోనూ, దేశంలోనూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పన్నెండేళ్ల వయసు పిల్లలు మొదలుకొని యువకుల వరకూ ఎక్కువగా వినియోగిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలై జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయి. మత్తు బానిసలను ఆ ఊబి నుంచి బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ.15 వేల కోట్ల ఖర్చవుతుందని ఒక అంచనా. చికిత్సకు వెళ్లకుండానే కొందరు మత్తులనే కుప్ప కూలి పోతున్నవారు దేశంలో 2003 - 2013 మధ్య పోలీసు తనిఖీల్లో రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కేజీల మాదకద్రవ్యాలు పట్టుబడితే- తరువాతి పదేళ్ల కాలంలో అంటే 2014 - 2025 మధ్య కాలంలో రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు దొరికాయి. విచ్చలవిడిగా పెరుగుతున్న మత్తు ద్రవ్యాల వినియోగానికి ఈ గణాంకాలు ఒక ఉదాహరణ. దొరికిన మాదకద్రవ్యాలే ఇంత పెద్దఎత్తున ఉంటే దేశమంతా విస్తరించి వినియోగమైనది ఎంత ఉంటుందో ఊహించవొచ్చు! మాదకద్రవ్య వినియోగం తొలుత సరదాగా మొదలై, ఉత్తేజం ఇస్తున్నట్టుగా అనిపించి, తరువాత మనిషి సర్వ శారీరక వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుంది. మత్తుకు బానిసయ్యేలా మార్చేసి, విచక్షణను, వివేచనను చంపేస్తుంది. సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని, మనిషిని మృగంలా మార్చేస్తుంది. ఫలితంగా తీవ్రమైన నేరాలూ, దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు అస్తవ్యస్త మవుతున్నాయి. ముఖ్యంగా నైజీరియాన్స్ వీసా గడవువ ముగిసినా ఇక్డే తిష్టవేసి మత్తు వ్యాపారం చేస్తున్నారు. వీరిని ముందుగా గుర్తించాలి. మత్తు పదార్థాల రవాణను అరికట్టేందుకు ఆపరేషన్ చేపట్టాల్సిందే. ఇందుకోసం పెద్ద ఎత్తున బలగాలను వినియోగించాలి. యువతను కాపాడు కోవడానికి ఎంత కఠినమైన చర్యలకైనా వెనకాడరాదు.

# వైభవంగా సాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు

## గోవర్ధనగిరిధారిగా దర్శనమిచ్చిన నారసింహుడు



యాదగిరిగుట్ట, నేటిధాత్రి:
యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం యాదగిరీశుడిని 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో భక్తులు సేవించారు. భక్తజన రక్షణెళి ధ్యేయంగా అవతారాలు దాల్చిన స్వామివారు ప్రకృతి బీభత్సం నుంచి కాపాడే భక్తజన బాంధవుడిగా శ్రీకృష్ణుడి లీలలను ప్రతిబింభించే అలంకరణలో దివ్య మనోహరంగా భక్తజనులకు దర్శనమిచ్చారు. తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిపట్టి గోపాలులను రక్షించిన మహిమలను అర్చకులు అలంకార విశిష్టతను భక్తులకు వివరించారు. భక్తుల గోవిందనామ స్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు. ఉత్సవాలను ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, అర్చక బృందం, వేదపడింతులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారు సింహా వాహనం పై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణీ నర్సింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో దోర్భల భాస్కరశర్మ, ఏఈవోలు, పర్యవేక్షకులు, ఉద్యోగ, సిబ్బంది, భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

## ముగ్గురు జైషే ఉగ్రవాదుల హతం



శ్రీనగర్, నేటిధాత్రి:
జమ్మూకశ్మీర్ లోని కిస్ట్‌వార్ జిల్లా లో భద్రతాబలగాలకు, ఉగ్రవాదులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన జైష్ ఎ మహమ్మద్ కోసం పనిచేస్తున్నారని భద్రతాబలగాలు గుర్తించాయి. మంచుతో నిండిన ఛత్రూ అడవుల్లో ఓ కొండ దిగువన గల మట్టి ఇంట్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న కచ్చితమైన సమాచారం అందుకున్న భద్రతాబలగాలు.. ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి ఆ స్థావరాన్ని చుట్టుముట్టాయి. భద్రతాబలగాలు లొంగిపోవాలని హెచ్చరించగా.. తొలుత ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దాంతో భద్రతాబలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఆ ఇంట్లో దాగి ఉన్న ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతి చెందిన ఉగ్రవాదుల్లో కరుడుగట్టిన ఉగ్రవాది, జేఈఎం కమాండర్ సైఫుల్లా కూడా ఉన్నట్టు అనుమానిస్తున్నారు.

# మాజీ రైల్వేమంత్రి ముకుల్ రాయ్ మృతి

కోల్‌కతా, నేటిధాత్రి:
మాజీ రైల్వే మంత్రి, తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు ముకుల్ రాయ్ మృతి చెందారు. ఆదివారం తెల్లవారుజామున 1:30 గంటలకు కోల్‌కతాలోని సాల్ట్ లేక్ అపోలో ఆసుపత్రిలో గుండెపోటుతో మరణించారు. రాయ్ మతిమరుపు వ్యాధితో బాధపడుతున్నారు. అనేక అనారోగ్యాలతో బాధపడుతున్న రాయ్ కొన్ని రోజుల క్రితం కోమాలో ఉన్నారు. మృతదేహాన్ని ఆయన నివాసానికి తీసుకెళ్లి, అంత్యక్రియలు నిర్వహించారు. గత రెండు సంవత్సరాలుగా ముకుల్ రాయ్ ఆసుపత్రిలో, ఆయన నివాసంలో చికిత్స పొందుతున్నారు. తెలిసిన ముఖాలను కూడా ఆయన గుర్తించే సామర్థ్యాన్ని కోల్పోయారు. ఆయన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి సన్నిహితుడు. ఆయన 2017లో బిజెపిలో చేరారు. ముకుల్ రాజీనామా తర్వాత, తృణమూల్ నుండి అనేక ఫిరాయింపులు జరిగాయి.

# పోలీస్ అధికారి సునీల్ కుమార్‌కు చుక్కెదురు

## సస్పెన్షన్ పొడిగించిన ప్రభుత్వం



అమరావతి, నేటిధాత్రి:
సీనియర్ ఐపీఎస్ అధికారి పి.వి. సునీల్‌కుమార్ సస్పెన్షన్‌ను ప్రభుత్వం జూన్ 30వరకూ పొడిగించింది. ఆయనపై ఉన్న కేసుల దృష్ట్యా పవీవిరమణ వరకు ఇక విధుల్లో చేరే అవకాశం లేకుండా పోయింది. ఈ నెల 24 నాటికి ఆయన సస్పెన్షన్ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నేతృత్వంలో 18న భేటీ అయిన రివ్యూ కమిటీ ఈ అంశంపై సుదీర్ఘంగా చర్చించింది. అగ్రిగోల్డ్ నిధుల దుర్వినియోగంతో పాటు అప్పటి వైసీపీ ఎంపీ, ప్రస్తుత డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజును కస్టడీలో హింసించిన కేసుల్లో సునీల్ కుమార్‌పై విచారణ కొనసాగుతోంది. వీటితో పాటు ప్రభుత్వం తీసుకున్న క్రమశిక్షణ చర్యలపై సోషల్ మీడియా వేదికగా ఆయన వ్యాఖ్యలు చేసిన అంశంపై విచారణాధికారి తన నివేదికను సమర్పించాల్సి ఉంది. ప్రస్తుతం నాలుగు కేసుల్లో ఆయనపై విచారణ జరుగుతున్నందున సస్పెన్షన్ ఎత్తివేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని దర్యాప్తు అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా రివ్యూ కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది.
ఈ నేపథ్యంలో ఆయన సస్పెన్షన్‌ను తొలగించడం సబబు కాదని ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఆయనపై ఉన్న క్రిమినల్ ప్రొసీడింగ్స్ పూర్తయ్యే వరకూ లేదా పదవీ విరమణల్లో ఏది ముందైతే అప్పటి వరకూ సస్పెన్షన్‌లో కొనసాగించాలని కమిటీ చేసిన సిఫారసులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు సీఎస్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా విదేశీ పర్యటనలకు వెళ్లారన్న ఆభియోగాలపై సునీల్‌కుమార్‌ను ప్రభుత్వం తొలుత 2025 మార్చి 2న సస్పెండ్ చేసింది. అప్పటి నుంచీ ఆయన సస్పెన్షన్‌లో ఉన్నారు.

# రఘురామకృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ కేసు

## బీహార్‌లో ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ అరెస్ట్



అమరావతి, నేటిధాత్రి:
రఘురామకృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎంపీ, ప్రస్తుత ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజును కస్టడీలో వేధించినట్లు నమోదైన 'థర్డ్ డిగ్రీ' కేసులో కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ ను బీహార్‌లో ఏపీ పోలీసులు అరెస్టు చేశారు. బీహార్ కేడర్‌కు చెందిన సునీల్ నాయక్.. వైసీపీ హయాంలో డిప్యూటేషన్‌పై సీఐడీలో పనిచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన బీహార్ వెళ్లిపోయారు. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో సునీల్ పాత్రపై ఫిర్యాదు చేయడంతో విచారణకు రావాలని ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుల్లో ఒకరైన సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్‌ను ఆంధ్రప్రదేశ్ పోలీసులు బిహార్‌లోని పట్నాలో అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బిహార్ రాష్ట్రంలో ఐజీగా విధులు నిర్వహిస్తున్న సునీల్ నాయక్‌ను పట్టుకునేందుకు ఏపీ పోలీసుల బృందం పట్నా వెళ్ళింది. గత కొంతకాలంగా ఈ కేసులో విచారణకు హాజరుకావాలని పలుమార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ, ఆయన స్పందించకపోవడంతో పోలీసులు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో సునీల్ నాయక్ ఏపీ సీఐడీలో ఐజీగా డిప్యుటేషన్‌పై పనిచేశారు. 2021లో రాజద్రోహం కేసులో తనను అరెస్టు చేసిన సమయంలో, సీఐడీ కస్టడీలో ఉండగా తనపై సునీల్ నాయ క్ నేతృత్వంలో థర్డ్ డిగ్రీ ప్రయోగిం చారని రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేశారు. తన కాళ్లపై తీవ్రంగా కొట్టడం, మానసికంగా వేధించడం వంటి చర్యల్లో సునీల్ నాయక్ కీలక పాత్ర పోషించారని రఘురామ తన ఫిర్యాదు లో పేర్కొన్నారు. సునీల్ నాయక్‌ను అదుపులోకి తీసుకున్న వెంటనే ఏపీ పోలీసులు బిహార్ ప్రభుత్వానికి అధికారి కంగా సమాచారం అందించారు. పట్నాలోని స్థానిక కోర్టులో ఆయనను హాజరుపరిచి ట్రాన్సిట్ వారెంట్ కోరారు. కోర్టు అనుమతి లభించడంతో ఇవాళ రాత్రికి ఆయనను విమానంలో లేదా రోడ్డు మార్గంలో గుంటూరుకు తీసుకువచ్చే అవకాశం ఉంది. ఈ అరెస్టుతో ఏపీలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గత ప్రభుత్వ హయాంలో అత్యుత్సాహం ప్రదర్శించిన అధికారులపై కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందనే సంకేతాలు ఈ ఘటనతో స్పష్టమవుతున్నాయి. ఈ కేసులో మరికొందరు ఉన్నతాధికారులు కూడా విచారణను ఎదుర్కొనే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది.

# కనీస వేతనలు 26వేలకు పెంచాలి

## చీపురుపల్లిలోలో అంగన్‌వాడీల ఆందోళన

చీపురుపల్లి, నేటిధాత్రి:
తమ సమస్యలను పరిష్కారం కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరియు సిఐటియు ఆధ్వర్యంలో చీపురుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో సోమవారం నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు అంబాల గౌరి నాయుడు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు టీ మాలతి, నాగమణి లు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన విధంగానే ప్రస్తుత ప్రభుత్వం కూడా అంగన్వాడీలను ఇబ్బందులు గురిచేస్తుందని వారు అన్నారు. ఫిబ్రవరి నుండి జరిగే బడ్జెట్ సమావేశాలలో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని మిగిలిన మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని పెండింగ్లో ఉన్న 1810 మినీ వర్కర్లను క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంట్రల్ గా మార్చాలని వారు కోరారు. గ్రాట్యూటీ అమలకు గ్లడైన్స్ రూపొందించి వేతనముతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని కోరారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్ మరియు రూరల్ అనే తేడా లేకుండా అందరికీ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. హెల్పర్ల ప్రమోషన్లు నిర్దిష్టమైన గ్లడైన్స్ రూపొందించి అమలు చేయాలని అలాగే పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వాడు ప్రభుత్వాన్ని కోరారు. మే నెల అంతా వేసవి సెలవుల జీవో ప్రకటించాలని కోరారు. వీటితోపాటు లబ్దిదారులకు బియ్యం ఆయిల్ కందిపప్పు లకు సంబంధించి క్వాంటిటీ పెంచాలని మెనూ చార్జీలు పెంచడంతోపాటు ఉచిత గ్యాస్ సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు అంతేకాకుండా ప్రీస్కూల్ బలోపేతం చేయాలని ప్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందన పథకాన్ని అమలు చేయాలని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ అంగన్వాడి సెంటర్ లో ఉండాలని జీవో ఇవ్వాలని వర్కోరారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించుకుంటే తాము ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరియు సిఐటియు నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999